Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 75

ఆదివారం
ఆగస్టు,27,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## రాష్ట్రంలో వ్యవస్థీకృత దోపిడీలు తగ్గుముఖం

### - డీజీపీ అంజనీకుమార్



హైదరాబాద్,ఆగస్ట్ 26:
తెలంగాణలో వ్యవస్థీకృత దోపిడీలు, సాంప్రదాయ నేరా లు తగ్గుముఖం పడుతున్నాయని డీజీపీ అంజనీకు మార్ తెలిపారు. ప్రత్యేకించి హైదరాబాద్ శివార్లలో నే రాలు గణనీయంగా తగ్గాయని, అదే సమయంలో సైబర్ నేరాలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోం దని పేర్కొన్నారు.తెలంగాణలోని జోనల్ ఐజీపీ, రేంజ్ డీఐఎస్జీ, అన్ని యూనిట్ అధికారులతో వివిధ అంశా లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెలవారీ ఆన్ లైన్ గ్రేవ్ క్రైమ్ రివ్యూ, ఫంక్షనల్ వర్టికల్స్, సైబర్ క్రైమ్స్, హెచ్ఆర్ఎమ్‌లు, పాత కేసుల స్థితి, నేరారోపణ రేటు, నేరవిశ్లేషణ,ఇతర కీలక అంశాలను సమావేశంలో చ ర్చించారు. అండర్ ఇన్వెస్టిగేషన్,పెండెన్సీ కేసుల పరి ష్కారంపై డీజీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యధిక కేసు లను పరిష్కరించడంలో రామగుండం యూనిట్ అ త్యుత్తమంగా పనిచేసినందుకు అభినందనలు తెలిపా రు. మహిళలపై నేరాలు 46.34 శాతం తగ్గాయని ఆయన అన్నారు. పెండింగ్‌ను క్లియర్ చేయడంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు రివార్డు లు అందజేస్తామని తెలిపారు.

పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా

## సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చింది

రాష్ట్రంలో కొత్తగా
5 ఐటిడిఎ లు ఏర్పాటు చేస్తాం
- టిపిసిసి చీఫ్ రేవంత్



హైదరాబాద్,ఆగస్ట్ 26:
పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా సోనియా గాంధీ తెలంగా ణను ఇచ్చిం దని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నా రు. శనివారం చేవెళ్లలో కాంగ్రెస్ ప్రజా గర్జన సభ నిర్వహించింది. ఈ సభ వేదిక మీద నుంచి రేవంత్ రెడ్డి ఎస్సి, ఎస్టి డిక్లరేషన్ ను ప్రకటించారు. అ నంత రం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "దళితులు, గిరిజనులను ఆదుకోవడా నికి ఎస్సి,ఎస్టి డిక్లరేషన్ ఏర్పాటు. సోనియా గాంధీ సూచన మేరకు ఎ స్సి,ఎస్టి డిక్లరేషన్. కెసిఆర్ చేతిలో దళితులు, గిరిజనులు మోసపోయా రు. ప్రతి మండలంలో గురుకుల పా ఠశాలను ఏర్పాటు చేస్తాం. గ్రాడ్యు యే షన్, పిజి చదివే ఎస్సి, ఎస్టి వి ద్యార్థులకు వసతి కల్పిస్తాం. అంబేద్క ర్ అభ యహస్తం కింద ఎస్సి, ఎస్టి కుటుం బాలకు రూ. 12 లక్షలు ఇస్తాం. ఇంది రమ్మ ఇళ్ల పథకం కింద ఎస్సి, ఎస్టిల కు రూ. 6లక్షలు ఇస్తాం అని పేర్కొన్నారు.

### బీజేపీని... ఆ పార్టీకి మద్దతిస్తున్న కేసీఆర్‌ను

# గద్దెదించాలి: ఖర్గే



- తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేశారు : మల్లికార్జున ఖర్గే
- సోనియా గాంధీతో ఫోటో దిగి ఆ తర్వాత మనసు మార్చుకున్నారని విమర్శ
- క్రెడిట్ ఒక్కరే తీసుకున్నారని విమర్శలు గుప్పించిన ఏఐసీసీ చీఫ్

హైదరాబాద్,ఆగస్ట్ 26:
తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. శనివారం చేవెళ్ల కేవీఆర్ మైదానంలో కాంగ్రెస్ ప్రజాగర్జన సభలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీని, తెలంగాణలో బీజేపీకి మద్దతిస్తున్న బీఆర్ఎస్‌ను గద్దెదించాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను,లోక్ సభ ఎన్నికల్లో మోదీని ఓడించాలన్నారు. తెలం గాణ కోసం అన్నివర్గాల ప్రజలు పోరాటం చేశారని, కానీ క్రెడిట్ అంతా ఒక్కరే తీసుకు న్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. ఇక్కడి ప్రజల మ నసు తెలిసి సోనియా తెలంగాణ ఇచ్చారన్నా రు. ప్రజాభీష్టం మేరకే తెలంగాణ ఏర్పడింద న్నారు. తెలంగాణ ఇచ్చాక సోనియా గాం ధీతో ఫోటోదిగిన కేసీఆర్,ఆతర్వాత మనసు మా ర్చుకొని క్రెడిట్ కొట్టేశారన్నారు. కానీ ఈ తొమ్మి దేళ్లలో చేసిందేమీ లేదని, అందుకే కేసీఆర్‌ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 12 సూత్రాలనుఅమలు చేస్తామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని తాము నిలబెట్టుకుంటామన్నారు. కర్ణాటకలో ఐదు హామీలు ఇచ్చి, నెరవేరుస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు 4వేల కిలో మీటర్ల దూరం పాదయాత్ర చేశారని, ఇటీవల లడఖ్‌లో బైక్ రైడ్ చేశారని గుర్తుచేశారు. తాను 12 ఎన్నికలలో పోటీ చేసి,11సార్లు గెలిచానన్నా రు. ప్రజాస్వామ్య దేశం వల్లే తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని అయ్యానని చెప్పారు.

దేశ ఐక్యతకు కృషి చేస్తూ ఇందిర, రాజీవ్‌లు ప్రాణాలు వదిలారన్నారు. నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కలిసి చిన్నచిన్న రాజ్యాలను కలిపారన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ సర్కార్‌ను ఓడించేందుకు 26 పార్టీలు ఒక్కటయ్యాయన్నారు. బీజేపీని ఓడించేందుకు సెక్యులర్ పార్టీలు ఏకమ య్యాయని, పాట్నా, బెంగళూరులలో కూటమి సమావేశాలు జరిగాయని, త్వరలో ముంబైలో జరుగుతున్నాయన్నారు. బీజేపీతో పాటు తెలంగాణలో కేంద్రానికి అండగా ఉన్న కేసీఆర్‌ను కూడా తెలంగాణలో ఓడించాల్సి ఉందన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ మధ్యలోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపించారు. అందుకే నేరుగా బీఆర్ ఎస్‌పైన బీజేపీ గట్టిగా విమర్శలు చేయడం లేదన్నారు. ఈ పార్టీలు బ యట తిట్టుకుంటాయని, లోపల మంతనాలు జరుపుకుంటాయన్నారు.



సిద్దిపేట జిల్లాలో

కోకాకోల ప్లాంట్ ఏర్పాటుకు

## రూ.647 కోట్లు

రాష్ట్రంలో తన పెట్టుబడులను రెట్టింపు చేసిన కోకాకోల
వరంగల్,కరీంనగర్‌లలో రెండో నూతన తయారీ యూనిట్ ఏర్పాటు
నేటి వరకు రాష్ట్రంలో 2500 కోట్లు పెట్టుబడి పెట్టిన కోకాకోల

హైదరాబాద్,ఆగస్ట్ 26:
తెలంగాణ రాష్ట్రంలో కోకా కోల సంస్థ భారీ ఎత్తున పెట్టుబడులను ప్రకటించింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా కార్యకలాపాలను విస్తరించేందుకు పెట్టుబడులు పెడుతున్న సంస్థ తాజాగా తన అదనపు పెట్టుబడుల ప్రణాళికలను ప్రకటించింది. పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావుతో అమెరికా లోని న్యూయార్క్ నగరంలో జరిగిన సమావేశంలో సంస్థ తన ప్రణాళికలను తెలియజేసింది. కోకాకోల సంస్థ ఉపాధ్యక్షులు జేమ్స్ మేక్ గ్రివి మంత్రి కెటిఆర్‌తో సమావేశమయ్యారు. తమ సంస్థకు ప్రపంచంలో మూడవ అతిపెద్ద మార్కెట్ భారతదేశమని, భారత్‌లో తమ కార్యకలాపాలను,వ్యా పారాన్ని మరింతగా విస్తరించే వ్యూహంతో ముందుకు పోతున్నామన్నారు. ఇందులో భాగంగా అమీన్పూర్ వద్ద సంస్థకు ఉన్న భారీ బాటిలింగ్ ప్లాంట్ విస్తరణ కోసం గతంలోనే 100 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టమన్నారు.



### జాతీయ చలనచిత్ర అవార్డు విజేతలకు

## కేసీఆర్ అభినందనలు

రెండు రోజుల క్రితం 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన
అల్లు అర్జున్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్,ఆగస్ట్ 26:
తెలుగు సినీ పరిశ్రమకు జాతీయ అవార్డులు రావడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు గెలుచుకున్న వారికి అభినందనలు తెలిపారు. జాతీయ ఉత్తమ నటుడి అవార్డు దక్కించుకున్న స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే పుష్ప, ఆర్ఆర్ఆర్, ఉప్పెన సినిమా బృందాలకు అభినందనలు తెలిపారు. అల్లు అర్జున్‌కు తొలిసారిగా తెలుగు నటుడికి బెస్ట్ యాక్టర్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. రెండు రోజుల క్రితం 69వ జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పుష్ప సినిమాలో నటనకు గాను అల్లు అర్జున్‌కు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు దక్కింది. తెలుగు సినిమాలకు మొత్తం పదకొండుకు పైగా అవార్డులు దక్కాయి. ఇందులో ఆర్ఆర్ఆర్ సినిమాకే ఆరు అవార్డులు దక్కాయి.



### రాఖీ పౌర్ణమికి

## ప్రత్యేక బస్సులు



రెగ్యులర్ బస్సులకు అదనంగా
మరో 3 వేల ప్రత్యేక బస్సులు...

హైదరాబాద్,ఆగస్ట్ 26:
రాఖీ పౌర్ణమికి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి విసి సజ్జనార్ ఆదేశించారు. రక్షాబంధన్‌కు రాష్ట్రవాప్తంగా 3 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసులను ఈ నెల 29,30,31 తేదీల్లో ప్రతి రోజు1000 బస్సుల చొప్పున నడుపనున్నట్లు ఆయన వివరించారు. రాఖీ పౌర్ణమికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై శనివారం సంస్థ ఎండి విసి సజ్జనార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పౌర్ణమికి హైదరాబాద్ నుంచి కరీంనగర్,నిజామాబాద్, హన్మకొండ, ఖమ్మం,నల్లగొండ,మహబూబ్‌నగర్, గోదావరిఖని, మంచిర్యాల, తదితర రూట్లలో రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే జేబిఎస్, ఎంజీబిఎస్ బస్‌స్టేషన్‌లతో పాటు ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది ఆగస్టు 12న రాఖీ పండుగకు అధికారులు సమష్టిగా పనిచేశారని ఆయన తెలిపారు. ఫలితంగా ఒక్క రోజే రికార్డు స్థాయిలో రూ. 20 కోట్ల ఆదాయం సంస్థకు సమకూరిందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోనూ ఒక్క రోజులో ఇంతమొత్తంలో ఆదాయం రాలేదన్నారు.

### భారత జాగృతి జిల్లా కమిటీలు.. ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఆగస్ట్ 26:
తెలంగాణలోని పలు జిల్లాల్లో భారత జాగృతి సంస్థ బలోపేతానికి,ఆశయాల సాధనకు శక్తి వంచన లేకుండా కృషిచేయాలని సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. సంస్థాగత నిర్వహణ కోసం జిల్లాల వారీగా కమిటీ లీడర్లను శనివారం ప్రకటించారు.

### ప్రజానాడి




## కామారెడ్డిలో కేసీఆర్‌కు బ్రహ్మరథం..

### సీఎంకే ఓటేస్తామని పది పంచాయతీల ఏకగ్రీవ తీర్మానం...



**కామారెడ్డి,ఆగస్ట్ 26:** కామారెడ్డి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన సీఎం కేసీఆర్‌కే ఓట్లు వేస్తామంటూ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండలంలో ఉన్న ఎల్లంపేట, అంకిరెడ్డిపల్లి,నడిమి తండా, వెనుక తాండ,బోడగుట్ట తండా,మైసమ్మ చూరు, రాజకన్ పెట్, వడ్డెర గూడెం, గుంటి తండా, దేవునిపల్లి గ్రామపంచాయతీలు సీఎం కేసీఆర్‌కే ఓటేసి, ఆయన్ను గెలిపిస్తామని ఇప్పటికే ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించాయి. శనివారం మాచారెడ్డి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ లోని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో ఆమెను కలిసి సంబంధిత తీర్మాన ప్రతులను అందించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలు, కార్యకర్తలు రావడం ఏకగ్రీవ తీర్మానాలు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యేగంప గోవర్ధన్ విజ్ఞప్తి మేరకు గజ్వేల్‌తోపాటు కామారెడ్డిలోనూ సీఎం కేసీఆర్ పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందని చెప్పారు. ఈ నిర్ణయంతో రెండు నియోజకవర్గాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా నూతన ఉత్సాహం వచ్చిందన్నారు.
సీఎం కేసీఆర్ కామారె డ్డి రావడంతో కేవలం కామారెడ్డి జిల్లాకే కాక ఉమ్మడి నిజామాబాద్ తోపాటు పొరుగున ఉన్న నాలుగైదు జిల్లాలు అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతాయని తాను విశ్వసిస్తున్నా నని స్పష్టం చేశారు. కామారెడ్డిలో కేసీఆర్ పోటీ చేయడాన్ని నిజామాబాద్ బిడ్డగా తాను స్వాగతి స్తున్నానని ఎమ్మెల్సీ కవితచెప్పారు. అందరిలా గేతనకూ ఉత్సాహంగా ఉందని చెప్పారు. సీఎం కేసీఆర్‌కే ఓట్లు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానాలు చేయడం చాలా అద్భుతంగా అనిపి స్తోందని,ఏకగ్రీవ తీర్మానాలు చేసిన పది గ్రామాల ప్రజలకు కవిత ధన్యవాదాలు తెలియజేశారు.

### మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

## గన్‌మ్యాన్ అదృశ్యం!

**రాంనగర్,ఆగస్ట్ 26:** మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గన్‌మ్యాన్ మల్లయ్య అదృశ్యమయ్యాడు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి అతను కనిపించడం లేదు. ఈ మేరకు మల్లయ్య భార్య హేమలత పోలీసులకు ఫిర్యాదు చేశారు. 1996వ బ్యాచ్‌కు చెందిన మల్లయ్య.. ప్రస్తుతం రామగుండం కమిషనరేట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు వద్ద గన్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే గురువారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన మల్లయ్య.. మరుసటి రోజు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో బయటకు వెళ్లాడు. బ్యాంకులో పని ఉందని చెప్పి బయటకు వెళ్లిన మల్లయ్య రాత్రి వరకు తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కంగారుపడిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఇక శనివారం సాయంత్రం వరకు కూడా మల్లయ్య ఆచూకీ కనిపించకపోవడంతో అతని భార్య హేమలత.. లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### 50 కోట్లతో మన్యం కొండ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్..

**హైదరాబాద్,ఆగస్ట్ 26:** దట్టమైన నల్లమల దండకారణ్యంలో ఆకాశాన్ని అందు కున్నట్లుండే కొండ శిఖరాల మధ్య కొలువై పేదల తిరుపతిగా భాసిల్లుతున్న మన్యంకొండ శ్రీవెంకటేశ్వర ఆలయాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది. ఈ ఆలయానికి వేలాది సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది. ఈ పరిసరాల్లో జరిగిన పురావస్తు పరిశోధనల్లో సుమారు 5వేల సంవత్సరాల క్రితం ప్రాచీన మానవుడు కొండగుహలను ఏర్పర్చుకుని సంఘజీ వనం సాగించినట్లు చరిత్ర ఆధారాలు లభ్యమయ్యాయి. నాటి నుంచి నేటి వరకు ఇక్కడ చారిత్రిక ప్రాధాన్యత ఉన్నప్పటికీ 1814లోవాగ్గేయ కారుడు హనుమద్దాసు కీర్తనలతో మన్యంకొండ సుప్రసిద్ధి చెందింది. పేదల తిరుపతిగా భాసిల్లితున్న ఈ ఆలయానికి నల్లమల అడవుల్లోని తండాలు, గ్రామాల ప్రజలతో పాటుగా సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకుని ప్రకృతి ఒడిలో సేద తీరడం ఆనవాయితీ అయింది.



ఏ ఆర్ అదనపు ఎస్పీ గా భీమ్ రావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శనివారం టీపీసీసీ ఇంచార్జ్ మాణిక్ రావ్ థాక్రె తో భేటీ అయిన టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య .

## కెసిఆర్ నగర్లో కోటి వృక్షార్జన




జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : కోటి వృక్షర్చన కార్యక్రమములో భాగముగా నుకాపల్లి కే.సి.అర్ నగర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్, జెడ్.పి చైర్ పర్సన్ దావా వసంత సురేష్,అదనపు కలెక్టర్లు దివాకర మరియు బి.యస్. లత మొక్కలు నాటారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ రాష్ట్రములో పచ్చదనాన్ని పెంచడానికి గౌరవ ముఖ్యమంత్రి కే.సి.అర్ ప్రవేశపెట్టిన కార్యక్రమము తెలంగాణ కు హరితాహారం కార్యక్రమము. ఇందులో భాగంగా జగిత్యాల పట్టణంలో మొక్కలు నాటించడం మరియు ఇంటి ఇంటికి మొక్కల పంపిణీ చేశారు. కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, డి.ఈ రాజేశ్వర్, డి.యాఫ్.ఒ వెంకటేశ్వర్ రావు, కౌన్సిలర్లు బోడ్ల జగదీష్, పిట్ట ధర్మరాజు, చుక్క నవీన్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్, మోసిన్, ఎల్. వెంకటి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో వీధి కుక్కల బెడదను నివారిస్తాము: మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్



హుస్నాబాద్ 26 ఆగస్ట్ (ప్రజా మంటలు) బీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వీధి కుక్కలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ తెలిపారు. వీధి కుక్కల స్వైర విహారం పై వివిధ పత్రికలలో లో వచ్చిన కథనానికి మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ స్పందించారు. పట్టణంలో వీధి కుక్కలను అరికట్టేందుకు ఏజెన్సీలను సంప్రదిస్తున్నామని, వారు రాగానే వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. వీధి కుక్కల వల్ల ప్రజలు ఎవరికైనా ఇబ్బంది కలిగితే వెంటనే తమకు తెలియజేయాలని తమ సిబ్బందిని పంపించి తాత్కాలికంగా వాటి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా వీధి కుక్కలకు రాబిస్ ఇంజక్షన్లు కూడా ఇస్తున్నామని, దానివల్ల కుక్కలు ప్రజలేవరినైన కరిసిన ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు.

## ఏఐఎస్ ఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం




ఎల్కతుర్తి ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన భాష బోయిన సంతోష్ ప్రణీత్ గౌడ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారికి ఎల్కతుర్తి మండలం తరపున విప్లవ శుభాకాంక్షలు తెలుపుతూ ఏఐఎస్ఎఫ్ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు రాజు గౌడ్ కార్యదర్శి పూర్ణచందర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరిగిన ఏఐ ఎస్ఎఫ్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఎన్నికైన విద్యార్థి ఉద్యమ నాయకుడు పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వ నియంత్రణను సేదించి కేసులు సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా శ్రమిస్తూ ప్రణీత్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సూరారం గ్రామ నివాసి భాష బోయిన సంతోష్ మూడోసారి ఎన్నికైనందుకు మన మండలానికి గర్వకారణమని తెలిపారు ఏఐఎస్ఎఫ్ మండల కౌన్సిల్ తరపున హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు



మెట్టుపల్లి లోని అర్బన్ కాలనీ లో కోటి వృక్షర్చన కార్యక్రమంలో భాగంగా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్ కౌన్సిలర్లలతో కలిసి మొక్కలు నాటారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## సరైన పత్రాలు లేని 123 వాహనాలు స్వాధీనం, 20 లీటర్ల గుడుంబా సీజ్.



జగిత్యాల/ కోరుట్ల ఆగస్టు 26 (ప్రజా మంటలు) : జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు డిఎస్పిలు వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలుకవాడ కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నక్కలగుట్ట లో శనివారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీలు స్థానిక ప్రజలతో మట్లాడుతు... ప్రజల రక్షణ గురించి ప్రజల లో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామాలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడం తో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమా%శీ% తరుచుగా నిర్వహిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా, గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఈ యొక్క కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, కోరుట్ల సీ.ఐ ప్రవీణ్ కుమార్ మరియు ఎస్.ఐ లు ఖాన్, ఎస్.ఐ లు ఏ ఎస్ ఐలు, హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది, హెూమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

## మొక్కలు నాటిన ఎస్పీ



జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఇందుకోసం అందరూ మొక్కలు నాటాలని జిల్లా జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఉన్న కాళీ ప్రదేశం లో అధికారులు,సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్రమంలో గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు విస్తృతంగా మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు. చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివేయడం అందుకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టకపోవడం కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందువల్ల చెట్లను పెంచడం ప్రభుత్వ బాధ్యతగా చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్యరహిత సమాజాన్ని అందిస్తామని, వివిధ ఫ్యాక్టరీల ద్వారా, మనుషుల ద్వారా వెలువడే కార్బన్డయాక్సైడ్ లను చెట్లు పీల్చుకొని ఆక్సిజన్ మనకు అందిస్తాయి క కాబట్టి చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు , డీఎస్పీలు వెంకటస్వామి, రఘు చందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఆర్ఐ లు వేణు, రామక్రిష్ణ, మరియు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

## మదర్ తెరిసా పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత షుగర్, బిపి, క్యాంపింగ్



మల్లాపూర్ ఆగస్ట్ 26(ప్రజా మంటలు): పేదల ఆరాధ్య దైవం మదర్ తెరిసా పుట్టినరోజు సందర్భంగా శనివారం రోజున మల్లాపూర్ మండల కేంద్రంలో లయన్స్క్లబ్ అధ్యక్షులు కనుక సంజీవ్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం, బీపీ షుగర్ క్యాంపింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సుమారు 100 మందికి బిపి షుగర్ పరీక్షలు నిర్వహించాం. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ మాట్లాడుతూ మదర్ తెరిసా రోగాలతో భాదపడుతున్న వారికి సహాయం చేయటం, ఆకలి తో ఉన్నవారికి ఆకలి తీర్చటం, వైద్య సదుపాయాలు కలిగించటం మరియు అనాధ పిల్లలకు విద్యను అందించటం లాంటి పలు సేవ కార్యక్రమాలు చేశారు. థెరీసా తమ జీవితాన్ని ఇతరుల కోసం అంకితం చేశారు. నిస్సహాయులకు, నిరాశ్రయులకు, పేదవారికి అండగా నిలిచారు. ఇంత గొప్ప మహా మూర్తి మదర్ తెరిసా పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్, బిపి, క్యాంపు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి సేవలు ఇంకా ఎన్నో చేయడానికి లయన్స్ క్లబ్ సిద్ధంగా ఉన్నామని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ రీజినల్ సెక్రటరీ రుద్ర రాంప్రసాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ లయన్స్ క్లబ్ సభ్యులు మోర సతీష్, పుప్పల మహేష్, ముత్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లకు ప్రభుత్వాలు అండగా ఉండాలి: ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సలీం ఫారుకి, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు మహ్మద్ అజీమ్, మాసుల ప్రవీణ్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి ఆగస్టు 26 (ప్రజామంటలు): జర్నలిస్ట్ లకు ప్రభుత్వాలు ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలవాలని. కోరుట్ల, మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్ర శేఖర్,ఆగ సురేష్ లు అన్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నజీర్ ఖాజీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో (టీయూడబ్ల్యూజే ఐ జే యూ) ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను అందజేశారు. నిత్యం వార్తల సేకరణలో శ్రమిస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని. జర్నలిస్ట్ లకు ప్రభుత్వాలు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్ట్ లకు జర్నలిస్ట్ లు తోడుగా ఉండాలనే ఉద్దేశంతో మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల

# అంగన్వాడి పిల్లలతో ప్రకృతి సందర్శన



గొల్లపల్లి ఆగస్టు 26 (ప్రజా మంటలు) : గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో అంగన్వాడీ పిల్లలతో పల్లె ప్రకృతి వనం ప్రకృతి సందర్శనకు వెళ్లడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అందులో ఉండే పూల మొక్కలను పండ్ల మొక్కలను వివిధ రకాల మొక్కలను చూపించారు పిల్లలతో చిన్న బుట్టలు ఇచ్చి అందులలో రాళ్ల ఆకులు పువ్వులు వేయించడం జరిగినది పిల్లలను ప్రశ్నల ద్వారా పువ్వులు ఆకులు మొక్కల గురించి వారితో చెప్పించడం జరిగినది పిల్లలను మూడు గ్రూపులుగా విభజించి వారిని భూతద్దం లో ఆకులు పువ్వులు చూపించి పిల్లలను ప్రశ్నల ద్వారా చెప్పించారు అయస్కాంతము ద్వారా అతుక్కునే వస్తువులు అతుక్కొని వస్తువులను ప్రత్యక్షంగా చూపించి వారి నుండి ప్రశ్నల ద్వారా చెప్పించ్చి పిల్లలతో వారు సేకరించిన వస్తువుల పోలికలను

బట్టి జత చేచి వేరు చేయించడం మరల పిల్లలను ప్రశ్నల ద్వారా చెప్పించడం పిల్లలు వస్తువులను గుర్తించడం వస్తువుల పేర్లు చెప్పడం మరియు వస్తువుల గురించి మాట్లాడడం రంగులు చెప్పించడం ప్రకృతి సందర్శన ద్వారా పిల్లలకు చాలా ఉత్సాహంగా ఆహ్లాదకరంగా ఆస్వాదించడం ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లలను అభినందించడం ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి ఏ రవేణి రమేష్ కో ఆప్షన్ సభ్యులు మమ్మద్ అలీ పిల్లలు పాల్గొన్నారు



## ఘనంగా కోటి వనమాహొత్సవం

జమ్మికుంటఆగస్ట్ 26 (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి తలపెట్టిన కోటి వనమహొత్సవంలో భాగంగా మాచనపల్లి మరియు పెద్దపల్లి గ్రామాలలో మొక్కలు నాటే పాల్గొన్న ఎంపీపీ దొడ్డేమమతా ప్రసాద్. ఈకార్యక్రమంలో మాట్లాడుతూ వానలు కురవాలన్న.. ప్రాణవాయువు కావాలన్నా పల్లెలలో పట్టణాల్లో పచ్చదనం అవసరమని ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు తలపెట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని ప్రతి ఇంటికి ప్రభుత్వం సరఫరా చేసిన ఆరు మొక్కలు నాటుకోవాలని వాటిని సంరక్షించి పచ్చదనం గ్రామాలలో కొనసాగేలా సామాజిక కోణంతో చూడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బొజ్జం కల్పన, ఇల్లందుల అన్నపూర్ణ, ఎంపీటీసీ పోల్సాని రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వార్డు మెంబర్లు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ లో కోటి వన మహొత్సవం



జమ్మికుంట ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఒక్కరోజు కోటి మొక్కల నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే కార్యక్రమం ఏర్పాటు చేసిందో ఈ కార్యక్రమం బీజిగిరి షరీఫ్ లో విజయవంతం అయ్యిందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడవుల సంరక్షణ కోసం అనేక నిధులు కేటాయించిందని వారు గుర్తు చేశారు జమ్మికుంట మండలంలో దాదాపు అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి అందులో భాగంగా అనేక రకాల మొక్కలను సంరక్షించడం జరుగుతుందని వారు గుర్తు చేశారు. దాదాపు జమ్మికుంట మండలంలో అనేక గ్రామాలలో మొక్కల పెంచడంలో విజయం సాధించారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. చెట్ల సంరక్షణ మూలంగా సకాలంలో వర్షాలు పడుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజీ షరీఫ్ సర్పంచ్ రాచపల్లి సదయ్య ఎంపీటీసీ సభ్యులు రాచపల్లి రాజయ్య ఎంపిఓ సతీష్ రావు కార్యదర్శి రాజేందర్ టెక్నికల్ అసిస్టెంట్ కవిత, నయీమ్, రమేష్,ఎర్ర రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పై నుండి జారిపడ్డ యాదగిరి గౌడ్.



ఎల్కతుర్తి ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామానికి చెందిన యాదగిరి గౌడ్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారిపడగా తీవ్ర గాయాల పాలై ఒక కాలు విరిగినది అని పక్కన ఉన్న గౌడ కులస్తులు 108 కాల్ చేసి ప్రథమ చికిత్స కొరకు ఎంజీఎం ఆసుపత్రికి తరలించడం జరిగినది ప్రభుత్వం స్పందించి యాదగిరి గౌడ్ కుటుంబానికి ఆదుకోవాలని గౌడ కులస్తులు కోరారు.

## బల్మూరి వెంకట్ కి హుజురాబాద్ కాంగ్రెస్ టికెట్ కి బిజిగిరి షరీఫ్ దర్గా లో ప్రత్యక ప్రార్ధనలు



జమ్మికుంట ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షులు డా. బల్మూరి వెంకట్ కి హుజురాబాద్ నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతూ ఎన్ ఎస్ యూ ఐ కరీంనగర్ జిల్లా ప్రధనకార్యదర్శి ఎం.డి ఇమ్రాన్ ఆధ్వర్యంలో బిజిగిర్ షరీఫ్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే టికెట్ యువ నాయకుడైన ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మురి వెంకట్ కి కేటాయిస్తే, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని అసెంబ్లీకి పంపుతారని తెలిపారు. ఇలా రాబోయే కాలంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంకా అభివృద్ధి దిశగా వెళ్ళాలంటే యువ నాయకుడైన వెంకట్ ని ఎమ్మెల్యే గా గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యూ ఐ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు ఎం.డి పర్వేజ్ ,ఎం.డి జియాఉల్ అలీ,ఎం.డి అర్షద్, యాసిన్, తౌఫిక్ ఎం.డి అజ్మత్,బబ్బు, ఫాయాజ్,సమీర్, అభిలాష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల కుటుంబానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి ఆగస్టు 26 (ప్రజా మంటలు) : గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన జక్కుల గంగయ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రిలోచికిత్స చేసుకోలేని పరిస్థితిలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని కలువగా మంత్రి వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని నిమ్స్ ఆసుపత్రి నుండి చికిత్స కోసం 1లక్ష 25 వేల విలువ గల LOC చెక్కును గొల్లపల్లి వైస్ యంపిపి ఆవుల సత్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు loc మంజూరు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అగాపే పాఠశాలలో మదర్ థెరిసా జయంతి



జనగామ ఆగస్టు 26 (ప్రజామంటలు) : జనగామ పట్టణంలోని అగాపే గుడ్ షెఫర్డ్ హై స్కూల్ లో మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి జయమణి జాన్ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మదర్ థెరిసా భారతదేశంలో చేసిన సేవలను తెలియజేస్తూ, తోటి వారికి సహాయపడటం అనే మంచి గుణ లక్షణాన్ని విద్యార్థులు బాల్యం నుంచే అలవర్చుకోవాలని అందుకు మదర్ థెరిసాను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



జనగామ పట్టణంలోని 2వ వార్డు హనుమకొండ రోడ్డులో ఇండస్ట్రియల్ ఏరియాలో "కోటి వృక్షాఅర్చన" కార్యక్రమంలో చైర్ పర్సన్ శ్రీమతి పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, వార్డు కౌన్సిలర్ శ్రీమతి వాంకుడోత్ అనిత, ఇంచార్జ్ కమిషనర్ ఏ మహిపాల్ పాల్గొన్నారు.

## కోరుట్లలో కార్డెన్ సెర్చ్

### వాహనాల ధ్రువీకరణ పత్రాల పరిశీలన



కోరుట్లఆగష్టు 26 (ప్రజా మంటలు): కోరుట్ల పట్టణ శివారైన నక్కల గుట్ట ప్రాంతంలో డీఎస్పి రవీంద్ర రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్, కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ సందర్బంగా డీఎస్పి మాట్లాడుతూ వాహనాల యొక్క ధ్రువీకరణ పత్రాలు అన్ని సరిగా ఉంచుకోవాలని లేనిచో వాహనాన్ని స్వాదీనం చేసుకోడం జరు గుతాయని హెచ్చరించారు వీటిలో సరియైన ధ్రువీకరణ పత్రాలు లేని 79ద్విచక్ర వాహనాలు,2ఆటోలు,2ట్రాక్టర్లు,20లీటర్ల గుడుంబా స్వాదీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ సెర్చ్ లో కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి, మల్లాపూర్ ఎస్సైలు ఈ.కిరణ్ కుమార్,పి. కిరణ్ కుమార్, చిరంజీవి, నవీన్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

కోరుట్ల ఆగష్టు 26 (ప్రజా మంటలు) : హరితహారంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని సాయిబాబా దేవాలయం నాగులమ్మ గుడి వద్ద శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి యాష్మిన్ బాషా సుమారు 1,000 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్, స్థానిక కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, సజ్జు, కోఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం

### టీపీసీసీ సభ్యులు డా.లకావత్ నాయక్

జనగామ ఆగస్టు 26 (ప్రజామంటలు): గత ఎన్నికల్లో 40 వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన దయాకర్ రావు వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామని నెపంతో కాంగ్రెస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు పంచి కేసులు పెడదామని బెదిరిస్తున్నారని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏమీ చేయకపోగా కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడుతున్నారని టీపీసీసీ మెంబర్,చైర్మన్ డాక్టర్ సెల్ జనగామ జిల్లా డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు.శనివారం పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని దేవరుప్పుల మండలం దరావత్ తండా లో గిరిజనులతో సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఎర్రబెల్లి తండాలకు చేసింది ఏమి లేదని,కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని,దరావత్ తండా కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని ఎవరెన్ని ప్రలోభాలకు గురి చేసినా తలొగ్గొద్దని అన్నారు. గిరిజన,బీసీ బిడ్డలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని మీ కుటిల బుద్ధిని



రాబోయే ఎన్నికల్లో ప్రజలు తిప్పికొడతారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 2 లక్షల రుణమాఫీ, 500 లకే గ్యాస్ సిలిండర్,ఇల్లు నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల తో పాటు యువతకు ప్రతి ఏటా నవంబర్, డిసెంబర్ లో ఉద్యోగ క్యాలెండర్ ను ఏర్పాటు చేస్తామన్నారు.

# విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ లో ఘనంగా ఫ్లవర్స్ డే



హుజూరాబాద్ ఆగస్ట్ 26 (ప్రజా మంటలు): హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో, వారంతపు సెలబ్రేషన్ లో భాగంగా శనివారం రోజున కిండర్ గార్టెన్ విద్యార్థులు ఫ్లవర్స్ డే ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేకరించిన రంగు రంగుల పూలతో పాఠశాలను అలంకరించారు.
అలాగే వివిధ రకాల కలర్ చార్ట్స్ తో ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్ ని అందంగా తయారు చేశారు. తదనంతరం వివిధ రకాలచార్ట్స్ నీ, పూలని విద్యార్థులకు దరింపజేసి పూల గొప్పతనాన్ని, పూలతో తయారయ్యే సెంట్లు, ఇతర పదార్థాలు పాఠశాల టీచర్లు బోధించారు. అలాగే పాఠశాల టీచర్లు పూలతో కలర్స్ నీ, కూడికలు, తీసివేత మొదలగు అంశాలు బోధించారు. అలాగే విద్యార్థులు రైమ్స్ పాడి, ఆక్టివిటీస్ లలో పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారతదేశం చంద్రయాన్-3 విజయం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజ్ఞసాయి ప్రథమ, సాయి వైష్ణవి ద్వితీయ, అవంతిక తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జోగన్ పల్లి - కల్లూరు లింక్ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

కోరుట్ల రూరల్ ఆగష్టు 26 (ప్రజా మంటలు) : కోరుట్ల మండలంలోని జోగన్ పల్లి గ్రామంలో మంజూరైన జోగన్ పల్లి నుండి కల్లూరు లింక్ రోడ్ కు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు శనివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ..జోగన్ పల్లి గ్రామస్తుల కోరిక మేరకు కోటి రూపాయల వ్యయంతో జోగన్ పల్లి గ్రామం నుండి కల్లూరు వరకు లింక్ రోడ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.
గ్రామాలు అభివృద్ధి జరగాలంటే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య మాట్లాడుతూ జోగన్ పల్లి గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుకు రుణపడి ఉంటామని తెలిపారు. దశాబ్దాల కాల జోగన్ పల్లి గ్రామ ప్రజల కోరిక నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, జోగన్ పల్లి గ్రామ సర్పంచ్ నర్సు రాజ నర్సయ్య, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్, పాక్స్ ఛైర్మన్ జగన్మోహన్ రావు, సర్పంచ్ భీమరెడ్డి, ఎంపిటిసి డి.గోపాల్, కల్లూరు సర్పంచ్, వనతడుపుల అంజయ్య, డి.ఇ.గోపాల్, బద్దం దేవరెడ్డి, సామ లక్మరెడ్డి,సామ రాజారెడ్డి, సామ లక్ష్మరెడ్డి, సామ నాగేశ్వర్ రెడ్డి, కొమ్ముల బుచ్చిరెడ్డి, అంబేద్కర్ రాజేశం, అధికా రులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన

జగిత్యాల ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : మహిళల ఆర్థిక అభివృద్ధికి మరియు స్కిల్ డెవలప్మెంట్ మరియు మహిళల హక్కులు, అధికారాల గురించి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శ్రీచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం జిల్లా సంక్షేమశాఖ అధికారి డా.బి.నరేష్ నిర్వహణలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిట్రసి ,హేమశ్రీ జెండర్ స్పెషలిస్ట్ గౌతమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అంశాలపై వారు మాట్లాడుతూ, మహిళా సాధికారత కోసం ఎలా పాటుపడాలో వివరించారు. అలాగే మహిళల పట్ల జరుగుతున్న హింస గురించి, వాటి పరిష్కారం గురించి వివరించారు.అత్యవసర సమయంలో టోల్




ఫ్రీ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది.అలాగే, బేటి బచావోబేటి పడావో పథకం గురించి అవగాహన కల్పించారు. వీటితో పాటుగా 18 సంవత్సరాల నిండిన వారికి ఓటు హక్కు వినియోగం, దాని ప్రయోజనాలు గురించి వివరించారు.

# సోదరభావం, పవిత్రతే రక్షాబంధన్ సందేశం

### - బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

హుజూరాబాద్ ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెదలాలనే సందేశాన్ని తెలియజేయడమే రక్షాబంధన్ ఉద్దేశ్యమని ఓం శాంతి హుజురాబాద్ కేంద్రం నిర్వాహకురాలు బ్రహ్మకుమారి ప్రణీత అక్కయ్య, జమ్మికుంట కేంద్ర నిర్వహకురాలు నిర్మల అక్కయ్య అన్నారు. శనివారం రాఖీ పండగ విశిష్టతను వివరిస్తూ పట్టణంలో పలువురికి రాఖీలు కట్టారు. అనంతరం వారు మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన మన దేశంలో ప్రతి పండుగ పరమాత్ముని అవతరణ, దివ్య కర్తవ్యాన్ని సూచిస్తుందన్నారు. రక్షణ అంటే విలువలను పెంపొందించుకోవడం, మనం ఏర్పరచుకున్న విలువలను కాపాడుకుంటూ జీవించడం అన్నారు. పరస్పర మాటలు, దృష్టి స్వభావ సంస్కారాలు నిష్కల్మషంగా ఉండాలనే రాఖీ కట్టి మిఠాయి తినిపిస్తారని తెలిపారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జ్ డివి



నాగేశ్వరరావుకు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ బొల్లం రమేష్ తోపాటు సిబ్బందికి, పోస్ట్ ఆఫీస్ లో మేనేజర్ మహేందర్ తో పాటు సిబ్బందికి రాఖీలు కట్టారు. అంతేకాకుండా పట్టణంలోని సబ్ జైలులో జైలర్ గణేష్ కు సిబ్బందికి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో బీకేలు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా ఆశ్రమ పాఠశాలలో హరితహారం

మహాదేవపూర్ ఆగస్ట్ 26 (ప్రజా మంటలు): మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో కేసీఆర్ కాలనీలోని కస్తూరిభా ఆశ్రమ పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవం ఆజాదీ కా అమృత్ మహోత్సవాల లో భాగంగా హరిత పండుగ తెలంగాణ రాష్ట్ర సంకల్పం కోటి వృక్షార్చన చేద్దాం అనే కార్యక్రమంలో విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు దారి పొడుగునా హరితహారం మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు చెట్లను పెంచితే మనతోపాటు భూమిపై జీవం వర్ధిల్లుతుందని చెట్లు లేనిది జీవజాతుల మనుగడ లేనే లేదని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి రాణి బాయ్ ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎంపీ ఓ ప్రసాద్ గ్రామ కార్యదర్శి సమ్మయ్య విద్యార్థులు ఉపాధ్యాయనీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుస్నాబాద్ ఆగస్టు 26 (ప్రజా మంటలు): కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద కోటిమొక్కలునాటే కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మొక్కలు నాటారు. మెప్మా ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభోత్సవములో హుస్నాబాద్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టీల్ బ్యాంక్‌నుస్థానిక శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ ప్రారంభించటంజరిగినది. ఈకార్యక్రమాలలో హుస్నాబాద్ మున్సిపాల్ చైర్ పర్సన్ ఆకులరజిత వెంకన్న వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత కౌన్సిలర్స్,గౌ.కో-ఆప్షన్ మెంబెర్స్, మునిసిపల్ కమిషనర్ ఎం ర్ రాజశేఖర్, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ రాజు ముత్యాల మరియు అధికారులు, ఆర్ పి లు మహిళ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు

## మదర్ థెరిస్సా జయంతి పండ్లు పంపిణి



జనగామ ఆగస్టు 26 (ప్రజామంటలు): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ప్రభుత్వ హాస్పటల్,ఎస్ ఎస్ కె హాస్పటల్ పేషెంట్స్ కు బిఎస్పీ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ తాళ్లపల్లి వెంకటస్వామి పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ విశ్వ మానవాళిని తన కుటుంబాంగా భావించి అన్నాదులకు పెద్దదిక్కాయ్ తన మానవ విలువలను తెలియజేసిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఎస్పీ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు బస్వగల సిదన్న, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాకూబ్ గారు,ఎస్ ఎస్ యు జనగామ జిల్లా ఇంఛార్జి మాదారపు విజయ్ కుమార్ ,జీడి అభిషేక్ , ప్రకాష్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బివిఎఫ్ కన్వీనర్ నీరటి దీపక్ రాజ్,సోషల్ మీడియా ఇంచార్జి దార సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భోలక్ పూర్ కృష్ణవేణి స్కూల్ లో ముందస్తు రాఖీ సంబరాలు



సనత్ నగర్, ఆగస్ట్ 26 (ప్రజామంటలు): భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శని వారంచిన్నారి విద్యార్థులు ముందస్తు రక్షా బంధన్ వేడుకలను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. స్కూల్ కు చెందిన నర్సరీ, ఎల్.కే.జీ , యూకేజీ విద్యార్థులు రంగు, రంగుల దుస్తులు ధరించి, పరస్పరం రాఖీలు కట్టుకొని మురిసిపోయా రు. పిల్లల మధ్య సోదర భావం, ప్రేమ అప్యాయతల గురించి అవగా హన కలిగించేందుకు,
పండుగల విశిష్టతలను తెలిపేందుకు ప్రతి పండుగను స్కూల్ లో చిన్నారుల మధ్య నిర్వహిస్తున్నట్లు స్కూల్ కర స్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు సన్మానం



కోరుట్ల ఆగష్టు 26 (ప్రజా మంటలు) : మహిళా సాధికారత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ వారి ఆధ్వర్యంలో మన జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాషా షేక్ ను సన్మానించారు.
కార్యక్రమంలో మహిళా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ అధ్యక్షులు వనపర్తి రమ్య, సెక్రటరీ కుందారపు ప్రేమలత, కోశాధికారి కొండబత్తిని రాధిక మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల ప్రెసిడెంట్ వనపర్తి చంద్ర మోహన్, సెక్రటరీ కుందారపు మహేందర్, ట్రేసరర్ కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.



శ్రీశైలం మల్లన్న సన్నిధిలో మంత్రి కొప్పుల ఈశ్వర్- స్నేహలత దంపతులు శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# హామీలను తుంగలో తొక్కడంలో పదేళ్లు?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దం కావస్తోంది. విభజన హామీలు అన్నీ అలాగే ఉన్నాయి. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న రీతిలో కాంగ్రెస్ విభజన చేసింది. తల్లినిబిడ్డను వేరు చేశారని ఆ తరవాత మోడీ అన్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం గట్టెక్కలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. విభజనకు ముందుతో పోలిస్తే తెలంగాణ అభివృద్ధిలో దూసుకు పోతోంది. ఉమ్మడి ఎపిలో సాకారం కాని అనేకానేక పథకాలు, పనులు చేపట్టి చరిత్ర సృష్టించారు. కేంద్రం అండగా లేకున్నా..సరైన సమయంలో పనులు చేయకున్నా..నిధులు విడుదల చేయకున్నా..అరకొర నిధులే విడుదల చేసినా..తెలంగాణ అగ్రపథాన పయనిస్తోంది. వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో తిరుగులేని విజయాలు నమోదు చేసుకుంది. పారిశ్రామిక ప్రగతి, ఐటి విస్తరణలో చంద్రయాన్‌లా సాగుతోంది. ఇది ఎవరు కాదనలేని నిజం. కులవృత్తులకు జీవం పోశారు. ఈ క్రమంలో ఎపికి ప్రత్యేకహోదా అన్నది ఇక ముగిసిన అధ్యాయం. దశాబ్దకాలంగా దీనిపై దాగుడుమూతలు ఆడారు. చంద్రబాబును విమర్శించి గద్దెనెక్కిన జగన్ కూడా దాగుడు మూతల్లో ఆరితేరారు. తన కార్యం నెరవేరితే చాలన్న తీరులో ఆయన కేంద్రంతో సఖ్యంగా ఉన్నారు. కేంద్రాన్ని నొప్పించకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారు. రాజధాని అన్నది లేకుండా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంలో కెసిఆర్ తన సమర్థతను చాటారు. ఒక్క కాళేశ్రమే గాకుండా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి భారీ జలాశయాలను నిర్మించారు. విద్యుత్ నిరంతరంగా ఉంటే పారిశ్రామికి ప్రగతికి ఢోకా ఉండదని భావించి ఇందులో దేశంలోనే ఎవరూ చేయని సాహసం చేశారు. కానీ ఎపిలో కేంద్రం అడందండలు ఇచ్చినా..నిధులు సమకూర్చినా పోలవరం ఇంకా నానుతూనే ఉంది. రాజధాని అమరావతి అటకెక్కింది. రెండు రాష్ట్రాల మధ్య ఈ పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని పోల్చడానికి ఇంతకన్నా గీటురాళు అక్కర్లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు తరవాత రాష్ట్రాలకు ప్రత్యేక హోదాలను పక్కన పెట్టారు. ఈ కారణంగానే ఎపికి ప్రత్యేక హోదా అన్న అంశం ఇక తెరపైకి రాదు. మళ్లీ దీనిపై పోరాడాలన్న ఆలోచన కూడా సరికాదు. అయితే ఎపితో పాటు తెలంగాణ సమస్యలను పరిష్కరించి నిధులు కేటాయించే విషయంలో కేంద్రం ఉదారంగా ఉండాలి. అనేక సమస్యలు ఉన్నాయి. వాటిని త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలి. రాష్ట్రాల మధ్య అంతరాలు లేకుండా చూడాలి. రాష్ట్రాలు బల పడేలా కేంద్రం అందుకు సహకరించాలి. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలను అభివృద్ధిలో ముందుండేలా చేయాలి. ఇందులో భాగంగా ఎపి విభజనకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామనీ, పన్ను రాయితీలను కల్పిస్తామనీ, ఆదాయంలో ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేస్తామనీ ఆనాటి ప్రధాని మన్మోహన్ చెప్పిన హామీలేవీ అమలుకు నోచుకో లేదు. రాష్ట్రంలో బాగా వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి ప్యాకేజీకి కూడా అతీగతీ లేదు. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు విషయమై కేంద్రం నోరు మెదపడం లేదు. విభజన సమస్యలు, అసెంబ్లీ సీట్ల పెంపు, ఉద్యోగుల పంపకాలు, కొత్త రాష్ట్రానికి రాజధాని నిర్మించడం, ఆర్థికంగా అండగా నిలబడడం వంటి సమస్యలన్నీ మిధ్య అని తేలిపోయింది. ఇప్పటికీ పదేళ్లు పూర్తి కావస్తున్నా ఇంకా అనేక సమస్యలు వెన్నాడుతూనే ఉన్నాయి. తెలంగాణ మరోమారు ఎన్నికలకు వెళుతోంది. ఎపిలో వచ్చే ఏడాది ఎన్నికలు జరుగనున్నాయి. ప్రభుత్వ పనితనానికి గీటురాయి ఏంటంటే సమస్యలను ఎలా పరిష్కరించుకుంటున్నారో తెలంగాణను చూస్తే తెలుస్తుంది. ఆయా సమస్యలను ఎంత త్వరగా పరిష్కరించారో వాటిని బట్టి కేంద్ర ప్రభుత్వ పనితీరును గుర్తించాల్సి ఉంటుంది. కానీ ఈ విషయంలో కేంద్రం పనితీరు గత కొన్నేళ్లుగా పరిశీలిస్తున్నా సానుకూల ధోరణి కానరావడం లేదు. ఏడు మండలాలను ఆగమేఘాల మీద ఎపిలో కలుపడానికి చొరవ చూపిన తెగువ మిగతా విషయాలపైనా చూపివుంటే ఈ పాటికి విభజన సమస్యలు కొలిక్కి వచ్చేవి. కీలక నిర్ణయాలు సత్వరంగా తీసుకుంటే వాటి ఫలాలు ప్రజలకు చేరుతాయి కనుక ప్రభుత్వం త్వరగా నిర్ణయాలు తీసుకోవాలి. నదీజలాల విషయంలో కూడా తాత్సారం కారణంగా తరచూ విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా అవసరం లేదని, విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నీ నెరవేర్చామంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇక లేదని తేలిపోయింది కనుక రాజకీయ నాయకులు కూడా ఈ విషయమై రాజకీయం చేయకుండా ఎపి అభివృద్ధితో పాటు ఆర్థికంగా కేంద్రసాయంపై పోరాడాలి. ఇప్పటివరకు ప్రత్యేకహోదా వస్తుందని ఆశతో ఎదురు చూసిన ఆంధ్రప్రదేశ్‌కు, కేంద్రం యూటర్న్ తీసుకుంది. రాజధాని లేకుండా కొత్త రాష్ట్రం మనుగడ సాగుతోంది. ఇచ్చిన హామీ ప్రకారం వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాలి. రెవెన్యూ లోటులో రాష్ట్రం ఉంది.రాయలసీమ, ఉత్తరాంధ్ర మొత్తం ఏడు జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే సహకరించి పూర్తి చేయాల్సి ఉంది. కానీ అలా జరగలేదు. విభజన హామీల మేరకు తెలంగాణకు కూడా న్యాయం జరగాలి. ఇలా రెండు రాష్ట్రాలకు విభజన చట్టం అమలు చేయకుండా తప్పుడు ప్రకటనలు ఇస్తోందని కేంద్రం రుజువు చేసుకుంది. పోలవరం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది గోరంత, దీని నిర్మాణానికయ్యే వ్యయం కొండంత అని తేలిపోయింది. ప్రత్యేక హోదా, పన్ను మినహాయింపు, రెవెన్యూ లోటు భర్తీకి పదేళ్ల పాటు పదివేల కోట్లు, వెనుకబడిన ఏడు జిల్లాలకు 30వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజి, పోవలరం కేంద్రమే పూర్తి చేయడం వంటివి నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రానిదే.



## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

# కోతి ధైర్యం...



రంగాపురం గ్రామ పొలిమేరల్లో దూరం నుండి ఒక ఆవు పరిగెత్తుకొని వస్తున్నది. అది చూసిన కపి అనే పేరు గల ఒక కోతి " ఓ ఆవూ! నీవు ఎందుకలా పరిగెత్తుకొని వస్తున్నావు ? ఎవరైనా నిన్ను తరుముతున్నారా !"అని అడిగింది. అప్పుడు ఆ ఆవు " ఔను! వానరమా! నేను ఒక వింత ఆకారాన్ని చూశాను. అది సింహం వలె ఉంది. కానీ సింహం కాదు. అంతకన్నా పెద్దగా ఉంది. అందుకే నేను దానికి భయపడి ఇలా పరిగెత్తుకొని వస్తున్నాను.

అది ఇటే వస్తున్నది. బ్రతికుంటే బలుసాకు తినొచ్చు. నీవు కూడా ఎక్కడికైనా పారిపో! దానికి చెట్టుని ఎక్కడం వస్తే నీకే కష్టం. అది చెట్టు పైన కూడా ఎక్కేలా ఉంది !"అని అంది . దాని మాటలు విని కపి అక్కడ ఉన్న చెట్టు పైకి ఎక్కి చూసింది. దానికి కనుచూపు మేరలో ఎవరూ కనబడలేదు. కానీ ఈ ఆవు అబద్ధం ఆడదని ఆ కపికి తెలుసు. "సరే ఆవూ! నీవు దాన్ని చూసి ఉండవచ్చు. నాకైతే అది కనపడలేదు. నీవు కాసేపు విశ్రాంతి తీసుకో!" అని అంది. సరేనంది ఆవు.

ఇంతలో ' భౌ , భౌ ' అంటూ ఒక కుక్క కూడా పరిగెత్తుకొని వచ్చింది. "సాధారణంగా కొత్త వాటిని చూసి మొరిగే కుక్క ఇలా పరిగెత్తి రావడం ఏంటబ్బా!" అని కపి ఒకింత ఆశ్చర్యపోయింది.

అది కుక్కతో " ఓ గ్రామ సింహమా! నీవు భయపడడం ఏమిటి? కొత్తగా ఎవరు కనపడ్డా చూసి మొరిగే నీవు, ఎందుకలా పరిగెత్తుకొని వస్తున్నావు ? " అని అడిగింది.

అప్పుడు ఆ కుక్క " ఏదో వింత ఆకారం నేను గట్టిగా మొరిగినప్పటికినీ భయపడకుండా నాపైకే పరిగెత్తుకుంటూ వస్తున్నది. అందుకే నేను ఇలా పరిగెత్తుకొని వస్తున్నాను" అని అంది. కపి మళ్ళీ చెట్టును ఎక్కి చూసింది. దానికి మళ్లీ ఏమీ కనపడలేదు.

" నాకు ఏమీ కనబడడం లేదు మిత్రమా!" అని అంది కపి. అప్పుడు కుక్క " నా కళ్ళు నన్ను మోసం చేస్తాయా? నేను స్వయంగా దాన్ని చూశాను. అందుకే ఇంత పరుగు" అని అంది. కపి దానికి ధైర్యం చెప్పి కూర్చోమంది.

ఇంతలో ఒక గాడిద పరిగెత్తుకొని వచ్చింది. దాని పరుగు చూసి కపి మొదట దాన్ని గుర్రమని భ్రమపడింది. అది గుర్రంలా వేగంగా పరిగెత్తుకొని వస్తున్నది . అది ఆ గాడిదని ఆపి " ఓ గార్దభమా! నీవు కూడా ఎందుకు అంత పరిగెత్తుకొని వస్తున్నావు? ఏమైంది ? ఎవరైనా శత్రువు నీకు కనపడిందా!" అని అడిగింది.

అప్పుడు గాడిద " నిజమే! ఎన్నడూ చూడని వింత ఆకారం నాకు కనిపించింది. అది మెల్లమెల్లగా ఇటువైపే వస్తున్నది. అది మాట్లాడటం లేదు. నాకు చాలా భయంగా అనిపించింది. నేను గుర్రంలా పరిగెత్తుకుని వచ్చానంటే, నీవు నన్ను అర్థం చేసుకో! నన్ను ఆపకు. నీవు చెట్టును ఎక్కి నీ ప్రాణాలు కాపాడుకుంటావు. మరి నేనో! నాకు చెట్టును ఎక్కడం కూడా రాదు" అని అంది. కపి మళ్లీ చెట్టును ఎక్కి చూసింది. దానికి మళ్లీ ఏమీ కనిపించలేదు.

అప్పుడు కుక్క, ఆవు, గాడిద దానితో " కోతి బావా! నీవు ఒకే ఒక్క చెట్టును ఎక్కి చూస్తున్నావు. నీకు దృష్టి దోషం ఉన్నదేమో! ఇంకా ఎత్తుగా ఉన్న మరొక చెట్టును ఎక్కి చూడు. అది నీకు కనిపిస్తుంది" అని అన్నాయి. అప్పుడు కపి " లేదు. లేదు. నాకు కళ్ళు బాగానే కనబడతాయి. ఇక్కడ ఇంత కన్నా ఎత్తు గల చెట్లు లేనే లేవు. అసలు ఇక్కడ చెట్ల సంఖ్యనే తక్కువ. మీరే అనవసరంగా భయపడు తున్నారు" అని అంది.

ఇంతలో కొద్దిగా దుమ్ము లేచింది . అప్పుడు అవి భయపడుతూ " అదిగో కోతి బావా! ఆ వింత ఆకారం ఇటే వస్తున్నది" అని అన్నాయి. అప్పుడు కపి " మీరు భయపడకండి.... ధైర్యమే దీనికి మందు. అదిగో!..ఆ... పెద్ద రాయి చాటున దాక్కోండి" అని అంది. అవి అలాగే చేశాయి.

ఆ తర్వాత ఆ వింత ఆకారం దగ్గరికి రాగానే, కపి చెట్టుని ఎక్కి కర్రతో ఆ ఆకారాన్ని ఒక్క దెబ్బ వేసింది. ఆ దెబ్బ ఆ ఆకారం పైన పడి, దాని పైనున్న తొడుగు కింద పడింది. అది ఒక పెద్ద కోతి. దాని పేరు వానరం. అప్పుడు కపి నవ్వి "నీ వేషాలు నా దగ్గర నా! నీవు కోతివి. వానరానివి. నేను ముందే ఊహించానులే ! పాపం వీటిని అనవసరంగా భయపెట్టావు" అని అంది.

అప్పుడు ఆ వేషం వేసుకున్న వానరమనే కోతి " మిత్రమా! నాకు ఒక తొడుగు కనిపించింది. దాన్ని వేసుకొని ఈ ప్రాంతానికి వచ్చాను. నన్ను చూసి అందరూ భయపడే సరికి, నాకు చాలా ఆనందమైంది. నన్ను చూసి ఒక ఆవు, కుక్క , గాడిద కూడా భయపడి ఇటే పరిగెత్తుకొని వచ్చాయి! అవి ఇక్కడికి వచ్చాయా! " అని నవ్వింది.

అప్పుడు ఈ చెట్టు ఎక్కిన కపి "ఇక చాల్లే! ఏదో ఘనకార్యం చేసినట్టు! మనకు ఇదివరకే మంచి పేరు లేదు. అన్ని దొంగతనాలు మన పైన నెట్టుతున్నారంటే, నీలాంటి వాళ్లే కారణం. ఆ తొడుగును ఎందుకు ఎత్తుకొని వచ్చావు? వెంటనే అక్కడ పడవేసి రా!" అని అంది. అప్పుడు ఆ వానరం ఆ తొడుగు చేత పట్టుకొని ఈడ్చుకుంటూ వెళ్ళింది .

దాన్ని చాటు నుండి చూసిన కుక్క ,గాడిద ,ఆవు "అమ్మయ్యా..." అని ఊపిరి పీల్చుకొని బయటకు వచ్చి, కపిని అభినందించి, తమ భయాన్ని పోగొట్టావని ప్రశంసించాయి."

మీరు భయం పెట్టుకోగూడదు. ధైర్యంగా ఉండాలి. అప్పుడు శత్రువులే మనకు భయపడతారు. తెలిసిందిగా" అని అంది కపి. "ఇకనుండి ధైర్యంగా ఉంటాం" అని అన్నాయి ఆ పెంపుడు జంతువులు.

సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, ధర్మపురి, 9908554535

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

## ఆగస్టు 27 ...1939న విడుదలైన సినిమా




తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు.

ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు.

తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాధ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ''జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు.

కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. 'రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నిం చడంతో అల్లర్లు చోటు చేసుకున్నాయి.

జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు.

కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశిం చారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## ఒత్తిడి మన ఆహారాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసా..?

మనిషికి ఒత్తిడి అనేది చాలా సాధారణం కానీ ఆ ఒత్తిడి వల్ల కొంత ఇబ్బందులు కూడా ఎదురవుతుంటాయి. ఒత్తిడి అనేది చాలా సాధారణమైన భావోద్వేగం. శరీరానికి, మనస్సుకు కూడా మంచిది. అయినప్పటికీ అధిక లేదా దీర్ఘకాలిక ఒత్తిడి శరీరంలో శారీరక, మానసిక ఒత్తిడిని కలిగిస్తు ంది. మన శరీరం, మనస్సు, ఆహా రం, జీవనశైలి అన్నీ దీంతో ముడి పడి ఉన్నాయి. మనిషి మానసిక స్థితి మార్పు వారి జీవనశైలి, ఆహారం, వ్యాయామ విధానం మొదలైనవాటిని గణనీ యంగా ప్రభావితం చేస్తుంది. హార్మోన్లలో మార్పులు శరీరంలో అనేక ప్రతిస్పందనలను ప్రేరేపిస్తాయి.

1. అతిగా తినడం- అతిగా తినడం వల్ల ఒకరు తమకు అవసరమైన దానికంటే ఎక్కువ తినవలసి వస్తుంది. ఈ హార్మోన్ల అసమతుల్యతలు మార్పుల కారణంగా షుగర్, అనారోగ్యకరమైన ఆహారాల నుండి చెక్కడం వలన ఇది ప్రస్తుతం ఓదార్పుగా అనిపించవచ్చు. అయితే, అతిగా తినడం పరిష్కారం కాదు. తినడం ఒత్తిడిని తగ్గించదు పైగా లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. దీర్ఘకాలిక ఒత్తిడి, ఊబకాయం, అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు.

2. ఆకలి లేకపోవడం- ఒత్తిడికి ఇతర ఆహార ప్రతిస్పందన ఆకలిని కోల్పోవడం. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల ఆకలిగా అనిపించకపోవచ్చు. చాలా మంది వ్యక్తులు బరువుగా ఉన్నట్లు నివేదించారు, దీని వలన వారి ఆహార వినియోగాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. మన శరీరంలోని వివిధ విధులను నిర్వహించడానికి మన శరీరానికి వివిధ పోషకాలు అవసరం. తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల మన శరీరంలో ఈ పోషకాలు అందకుండా పోతాయి. ఇది మనకు మరింత తక్కువ మరియు నీరసమైన అనుభూతిని కలిగిస్తుంది.

మనం తినేవి మనం ఎలా భావిస్తున్నామో- మన ఒత్తిడి స్థాయిలలో భారీ పాత్ర పోషిస్తాయి. అతిగా తినడం లేదా అస్సలు తినకపోవడం రెండూ అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. మీరు చాలా కాలం పాటు ఒత్తిడిని ఎదుర్కొంటుంటే, మీ ఆహారంపై ఒక కన్నేసి ఉంచడం మీకు మంచిది.ఆహారంలో మార్పు అనేది దీర్ఘకాలిక లేదా అధిక ఒత్తిడికి అత్యంత సాధారణ ప్రతిస్పందనలలో ఒకటి. అనేక ఇతర కారణాల వల్ల కూడా మన ఆహారం మారవచ్చు. అయినప్పటికీ సమతుల్య ఆహారాన్ని నిర్వహించడానికి ప్రయత్నించడం వలన మీరు ఒత్తిడిని అధిగమించవచ్చు.

ప్రజా మంటలు
రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమైల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

# కుక్కకాటుకు మరొకరు బలి

## పిచ్చికుక్క దాడిలో మృతి చెందిన రాయమల్లవ్వ

గొల్లపల్లి ఆగస్టు 26 (ప్రజామంటలు) :మండలంలోని ఆత్మకూర్, దమ్మన్నపేట గ్రామాల్లో గత నెల 27న పలువురిపై పిచ్చికుక్క దాడి చేసిన సంఘటనలో మరొకరు శనివారం బలయ్యారు. ఇప్పటికే పిచ్చికుక్క దాడిలో తీవ్రంగా గాయపడి ఈనెల12న ఆత్మకూరు గ్రామానికి చెందిన సంగెపు సాహిత్య అనే చిన్నారి మృతిచెందగా, దమ్మన్నపేట గ్రామానికి చెందిన సాతల్ల రాయమల్లవ్వ(70)అనే వృద్ధురాలు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన 14 రోజుల అనంతరం పరిస్థితి విషమించి ఇంటి వద్ద మృతి చెందింది. దీంతో గ్రామంలో తీరని విషాదం అలుముకుంది. గత నెల27న రెండు గ్రామాల్లో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఎనిమిది మందిని తీవ్రంగా గాయపరిచిన సంఘటన వేదితమే .అందులో సాహిత్య అనే చిన్నారి 14 రోజుల క్రితం మృతి చెందగా, రాయమల్లవ్వ తో కలిపి ఇద్దరు మృతి చెందారు.

# వోటు హక్కు వయసు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



ఎల్కతుర్తి ఆగస్టు26 (ప్రజా మంటలు): ఎల్కతుర్తి మండలము జిలుగుల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకై కొత్త ఓటర్ కార్డుల కొరకు దరఖాస్తులు గ్రామపంచాయతీ ఆఫీస్ నందు స్వీకరించబడును దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోగలరని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పంచాయతీ సెక్రటరీ అరుణ్ కుమార్ కారోబార్ హైమద్ పాషా అంగన్వాడీ టీచర్ గనబోయిన సరిత తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర నక్షత్ర దీక్ష స్వాములకు అన్నదానం - మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి





భీమదేవరపల్లి ఆగస్టు 26 (ప్రజామంటలు): నక్షత్ర దీక్ష ధరించిన స్వాములకు దేవాలయ మాజీ చైర్మన్, భీమదేవరపల్లి బీఆర్ఎస్ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డిస్వాములకు అన్నదానం నిర్వహిం చారు. శనివారం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రతి శ్రావణమాసంలో 27 రోజులు వీరన్న మాలనక్షత్ర దీక్ష గత 19సంవత్సరాల నుండి మొగిలిపాలెం రాంబాబు గురుస్వామి,ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక భావనతో వీరన్నమాలను ఆచరిస్తున్నారు. దాతల సహకారంతో ప్రతి రోజూ నిబద్ధతతో, భక్తి భావంతో స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించు చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమార్ స్వామి, కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు, ఎంపీటీసీ రాజమణి శ్రీనివాస్, మండల టిఆర్ఎస్ అధ్యక్షురాలు ఏనుగు సత్యవతి సురేందర్ రెడ్డిలతో పాటు మండల బిఆర్ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంపు



సికింద్రాబాద్, ఆగస్ట్ 26(ప్రజామంటలు): బౌద్ధనగర్ డివిజన్ లోని సంజయ్ గాంధీ నగర్ వద్ద శనివారం రెడ్ క్రాస్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వందలాది మంది స్థానికులకు డాక్టర్లు బీపీ, డయాబెటిక్ వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కంది శైలజ, రెడ్ క్రాస్ స్టేట్ కన్వీనర్ స్వర్ణలత, జనరల్ సెక్రటరీ మదన్ మోహన్ రావు, వైస్ చైర్మన్ డా.పాండుగౌడ్, డాక్టర్లు ఎలిజిబెత్ రాణి, డా.ఓం ప్రకాశ్, నాయకులు కంది నారాయణ, పవన్, నర్సింగ్ రావు లు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గే కు స్వాగతం పలికిన డా.కోట నీలిమ



సనత్‌నగర్, ఆగస్ట్ 26 (ప్రజామంటలు): ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే కు టీపీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు శంషాబాద్ ఏయిర్ పోర్టులో ఘనస్వాగతం పలికారు. సనత్ నగర్ నుంచి 20 కి పైగా కార్ల కాన్వాయ్ తో బయలు దేరిన డాక్టర్ కోట నీలిమ ఈసందర్భంగా ఏయిర్ పోర్టులో మల్లికార్జున ఖర్గే ను కలుసుకొని, వెల్కమ్ చెప్పారు. అనంతరం పార్టీ శ్రేణులు చేవెళ్ళ లో జరిగిన కాంగ్రెస్ ప్రజాగర్జన బహిరంగ సభకు తరలివెళ్ళారు. ఈసందర్భంగా డాక్టర్ కోట నీలిమ మీడియాతో మాట్లాడుతూ..చేవెళ్ళ బహిరంగ సభ సూపర్ డూపర్ హిట్ అయిందని, ఈ సభతో సీఎం కేసీఆర్ గుండెల్లో రైళ్ళు పరిగెత్తడం ఖాయమన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ కు ఆదరణ రోజు, రోజుకి పెరుగుతుందన్నారు. బీఆర్ఎస్ సర్కార్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందన్నారు.

# అక్కన్నపేటలో మండల స్థాయి క్రీడా పోటీలు



అక్కన్నపేట ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : అక్కన్నపేట మండల కేంద్రంలో సెప్టెంబర్ 1 నుండి 4 తేదీలలో పాఠశాల క్రీడా సమాఖ్య మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహకులు ఏ. గంగాధర్, జంగపల్లి వెంకట నరసయ్య లు తెలిపారు. అక్కన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎస్.జి.ఎఫ్ సమావేశం గంగాధర్ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశంలో పోటీల తేదీలను, తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది.. సెప్టెంబర్ మొదటి న బాలుర విభాగంలో అండర్ 14,17 కబడ్డీ, వాలీబాల్, ఖో,ఖో పోటీలను నిర్వహిస్తున్నట్లు, రెండో తారీఖున బాలికల విభాగంలో అండర్ 14,17 కబడ్డీ, వాలీబాల్, ఖో,ఖో పోటీలతో పాటు, ప్రారంభ సమావేశం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెంకట నరసయ్య తెలిపారు. నాలుగో తారీఖున మల్లం పల్లి ఉన్నత పాఠశాలలో అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు.
పోటీలలో పాల్గొనే ఆసక్తిగల ఔత్సాహిక పాఠశాలల విద్యార్థులు తమ జనన ధ్రువీకరణ పత్రాలతో నేరుగా ఈనెల 30 తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా తమ ఎంట్రీలను అందజేయవలసిందిగా కోరారు... క్రీడాకారులు తప్పనిసరిగా క్రీడా దిస్తులను ధరిస్తూ రావాలని అన్నారు... ఈ పోటీలలో పాల్గొని విద్యార్థులకు ఎటువంటి భోజన వసతి సౌకర్యం లేదని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని పీఈటీలు తిరుపతి, ప్రశాంత్, ఓం ప్రకాష్ రెడ్డి, సరిరాం, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.


# కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమం




కోరుట్ల రూరల్ ఆగస్టు 26(ప్రజామంటలు): స్వతంత్ర భారత వజ్రోత్సవ కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమం కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామపంచాయితీ మరియు కోరుట్ల పోలీస్ శాఖఆధ్వర్య ంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోరుట్ల డిఎస్పీ రవీందర్ రెడ్డి, కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్, కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్ ఎంపీపీ తోట నారాయణ మరియు సర్పంచ్ తోట శారదా లింగారెడ్డి సమక్షంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం గ్రామంలో 1000మొక్కలు నాటడం జరిగింది. ఉప సర్పంచ్ ముస్తఫా,ఎంపీడీఓ శ్రీనివాస్ సార్, శంకర్, ఎంపీవో నీరజ మేడం, పంచాయితీ కార్యదర్శి నరేష్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ డైరెక్టర్ బాస గంగారెడ్డి, వెంకటేశ్వర టెంపుల్ చైర్మన్ కట్కామ్ రాజేష్, వార్డ్ సభ్యులుచంటి బుచ్చయ్య, కొత్తపెల్లి రాధా వెంకటేష్, బల్సు రాధా రాజేందర్ జడ్పీ హైస్కూల్ టీచర్లు,విద్యార్థిని విద్యార్థులు, గ్రామ యువకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారులి

# మండలంలో వైభవంగా వజ్రోత్సవ భారతి - హరితవర్ణ హారతి

## ఒకే రోజు కోటి మొక్కల కార్యక్రమం - పాల్గొన్న డిఆర్డిఓ శ్రీనివాస కుమార్





భీమదేవరపల్లి ఆగస్టు 26 (ప్రజామంటలు): స్వతంత్ర వజ్రోత్సవ భారతి, హరితవర్ణ హారతి క్రమంలో భాగంగా కార్యక్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం డిఆర్డిఓ శ్రీనివాస కుమార్ శనివారం ప్రారంభించారు. ముల్కనూర్ లోని మోడల్ స్కూల్ ప్రాంగణం, భీమదేవరపల్లి, వంగర గ్రామాల్లో వేర్వేరుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మొక్కలను పెంచడం ద్వారా సమస్త ప్రాణికోటికి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించి, వాతావరణంలో సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్, సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొమురయ్య, మండల విద్యాధికారి అప్పని వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు మండల కో ఆప్షన్స్ సభ్యులు సయ్యద్ శరీఫోద్దీన్,సర్పంచ్ సాతురి స్వాతి నాగరాజ్,ఎం పీటీసీ రమా ఆంజనేయులు,పంచాయతీ సెక్రటరీ పూర్ణచందర్, ఏపిఓ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో బిజేపి ప్రవాస్ యోజన



గొల్లపల్లి ఆగస్టు 26(ప్రజా మంటలు): ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ గొల్లపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కట్ట మహేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి బిజెపి ఎమ్మెల్యే పిఎన్ పాటక్ మాట్లాడుతూ వేగంగా నిర్ణయాలు తీసుకొని సంస్కరణలు అమలు చేయడం వలన మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని ఉత్తర ప్రదేశ్ ఖుషి నగర్ కు చెందిన బిజెపి ఎమ్మెల్యే పిఎన్ పాటక్ అన్నారు. కేంద్రం లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంతర్గత భద్రత పటిష్టపడిందని, జమ్మూ కాశ్మీర్ కు సంబంధించి 370 అధికరణం రద్దు తర్వాత ఆ ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు.
కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం మండల ఇన్చార్జి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ మంచే రాజేష్ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపల్లి సత్యం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పాదం మహేష్ పటేల్ దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బరిగెల భూమయ్య బీజేవైఎం జిల్లా కోశాధికారి రంజిత్ రెడ్డి మోర్చాల అధ్యక్షులు లక్కాకుల వెంకటేష్ మానుపాటి రమేష్ చెవులమద్ది శేఖర్ సీనియర్ నాయకులు సింహాచలం సత్యనారాయణ ఏలేటి లింగారెడ్డి బైరం నారాయణ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్లకు నిర్ణీత వేతనాలు చెల్లించాలి

## ధర్మపురి లో ర్యాలీ ధర్నా, తహసీల్దార్ కు వినతి పత్రం



ధర్మపురి ఆగస్ట్ 26 (ప్రజా మంటలు) : ఆశా వర్కర్లకు చెల్లిస్తున్న పారితోషికాలను పెంచి నిర్ణీత వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ధర్మపురి క్షేత్రంలో ఆశా వర్కర్లు ర్యాలీ, తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణ చైతన్యకు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సం.లు, మైదాన ప్రాంతంలో గత 18 సం.రాల నుండి పనిచేస్తున్నారని, ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారని,. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారని, ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారని వివరించారు. అలాగే గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు, ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారని, కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. డబ్ల్యుహెచ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందని, ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు నేటికీ ఫిక్స్డ్ వేతనం నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ఈ కాలంలో ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగిందని, పారితోషికంతో పాటు పారితోషికాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశాలతో చేయిస్తున్నదని, ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవాఖానాల్లో పని చేయాలని ఆశాలకు ప్రభుత్వం చెప్తున్నదని, ఇంత పని చేస్తున్న ఆశాలకు కేవలం రూ.9,750/-లు పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నదని, ఒకవైపు పని భారం పెరిగింది. మరొకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ఈ పరిస్థితిలో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని, ఆశాల పారితోషికాలను రూ.18,000/-లకు పెంచి ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రూ.18,000/-లకు పెంచి, ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని,పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని, టి.బి. లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలి. వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, ఆశాలకు పని భారం తగ్గించాలి, జాబ్ చార్టు విడుదల చేయాలని, 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని, 32 రకాల రిజిస్టర్స్ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన 5 సం?రాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని, ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని వినతి పత్రం లో డిమాండ్ చేశారు. యశోద, సత్య గంగు, జయ, హరిత, సమత, విజయలక్ష్మి జ్యోతి, స్వప్న, నాగమణి తదితరులు నాయకత్వం వహించారు.

# నేడే కొత్తకొండలో పెద్దమ్మతల్లి దేవాలయానికి శంకుస్థాపన

## హాజరుకానున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్

భీమదేవరపల్లి ఆగస్టు 26 (ప్రజామంటలు): కొత్తకొండ గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ దేవాలయానికి శంకుస్థాపన చేస్తున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వై. శ్రీనివాస్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ, ఆదివారం ఉ. గం. 10-15 ని.లకు కొత్తకొండలో పెద్దమ్మతల్లి దేవాలయము శంకుస్థాపన మహోత్సవము జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్, తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో సకాలములో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం (ముదిరాజ్) కమిటీ సభ్యులు కోరారు.

# మేరా మిట్టి...మేరా దేశ్... స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్ని జిల్లాల నుంచి మట్టి సేకరణ



సికింద్రాబాద్, ఆగస్ట్ 26 ప్రజామంటలు: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన విశిష్టమైన మేరా మిట్టి....మేరా దేశ్..అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, ప్రాంతాల నుంచి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో మట్టిని సేకరించినట్లు స్టేట్ సెక్రటరీ మంచాల వరలక్ష్మి తెలిపారు. ఈమేరకు సేకరించిన మట్టిని న్యూ ఢిల్లీ లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ హెడ్ క్వార్టర్ కు పంపించినట్లు తెలిపారు. దేశంలోని అన్ని నలుమూలాల నుంచి ఇలాగే మట్టిని సేకరించి,న్యూఢిల్లీకి పంపిస్తారన్నారు. హైదరాబాద్ దోమలగూడ లోని హెడ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్టేట్ ట్రైనింగ్ అండ్ ఆర్గనైజింగ్‌కమిషనర్ (స్కౌట్స్) పరమేశ్వర్,అనంతలక్ష్మి (గైడ్స్), ప్రమోదిని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి, వివిద జిల్లాల నుంచి వచ్చిన స్కౌట్స్, గైడ్స్ ప్రతినిధులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలి



సికింద్రాబాద్, ఆగస్ట్ 26 (ప్రజామంటలు): సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమ శిభిరాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ కంది శైలజ మాట్లాడుతూ..18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ వివరాలు సమర్పించి, ఓటు హక్కు పొందాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి మకిలితో ఆత్మస్థైర్యం దెబ్బ తీయడం సరికాదు

## వార్త కథనం రాసేప్పుడు వివరణ తీసుకోవడం విలేకరి బాధ్యత

## ఒక పత్రిక వార్త పై మండిపడ్డ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల,ఆగష్టు 26 (ప్రజా మంటలు): జెడ్పి కార్యాలయం లో ప్రజాప్రతినిధులుగా తాము, ఇందులో పనిచేసే ఉద్యోగులు నిజాయితీతో పనిచేస్తుంటే ఓర్వలేక తప్పుడు కథనాలతో మా ఆత్మస్థైర్యం దెబ్బతీయడం సరికాదని జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జెడ్పి కార్యాలయంపై ఒక పత్రికలో వచ్చిన వార్త కథనం పై ఆమె విలేఖరులు,ఉద్యోగులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, తనపై వచ్చిన ఆరోపణలపై బహిరంగ వేదికగా సమాధానం ఇచ్చారు. విలేకరుల సమక్షంలో కారుణ్య నియామక ఉద్యోగులతో పాటు, కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో కార్యాలయ పాలనా తీరుపై ముఖాముఖీగా అడిగి వాళ్ళ అభిప్రయాలను వినిపించారు. అనంతరం జెడ్పి చైర్ పర్సన్ వసంత సురేష్ మాట్లాడుతూ నిజంగా కారుణ్య నియామకాల్లో అవినీతికి పాల్పడి ఉంటే, పోస్టింగ్ లు తీసుకున్న ఉద్యోగులతో పాటు, కార్యాలయ ఉద్యోగులతో మీడియా ఎదుట ఇలాంటి బహిరంగ సమావేశం నిర్వహించే స్థితిలో ఉండేదాన్ని కాదన్నారు.ఆరోపణలతో కూడిన వార్తలు ప్రచురించేప్పుడు కనీసం వివరణ తీసుకోవాలనే ఆలోచన, విచక్షణ సదరు పత్రిక విలేకరి కి లేకపోవడం విచారకరం అన్నారు. తన ఎదుగుదల చూసి ఓర్వలేకనే ఇలా బురద జల్లడం సరికాదన్నారు. ఆ పత్రికలో వచ్చిన కథనం ఆధారంగా పత్రిక తో పాటు వార్త రాసిన విలేకరి పై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రేపటి పత్రికలో వాస్తవాలతో కూడిన వివరణ ప్రచురించని పక్షంలో న్యాయ పోరాటం చేస్తానన్నారు. అవినీతికి పాల్పడినట్టు వచ్చిన కథనంలో వాస్తవం ఉంటే, ఆరోపణలు నిజమైతే ఆధారాలు ముందు పెడితే తన పదవికి సైతం రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. మా పాలనా నిజాయితీని, తప్పుడు కథనాల కుట్రలను ప్రజలకు తెలియజేసేందుకు వచ్చిన పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం లో జెడ్పి సిఈవో రామానుజ చార్య, ఓఎస్డి అశోక్, కారుణ్య నియామక, కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# మానేరు తీరానికి పర్యాటక తోరణం



రాజన్న సిరిసిల్ల :నాడు సిరిసిల్ల పట్టణానికి ఏకైక పెద్దవాగుగా చెప్పుకునే మానేరువాగు పెద్ద పేగు ఎండి పోయి ఎడారిగా మారింది. వర్షాధార ప్రాజెక్టుగా చెప్పుకునే నర్మాల ఎగువ మానేరు నిండి మత్తడి దూకిన నీటితోనే వాగులో నీరు కనిపించేది. తీవ్ర కరువు దుర్భిక్షంతో కొట్టుమిట్టాడిన మెట్ట నేలను గోదావరి జలాలతో అభిషేకిస్తానంటూ మంత్రి కేటీఆర్ ఆనాడు ఇచ్చిన మాటను నెరవేర్చారు. మాన్వాడ వద్ద తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన శ్రీరాజరాజేశ్వర జలాశయం (ఎస్సారార్)తో సిరిసిల్ల పట్టణంలోని బ్రిడ్జి వరకు గోదావరి జలాలు ఎదురెక్కి, బతుకమ్మ ఘాట్ వద్ద గంగమ్మను తాకాయి. వాగులో కేవలం వానకాలంలోనే కనిపించే నీళ్లు ఎస్సారార్ జలాశయంతో ఏడాది పొడవునా నిల్వ ఉంటున్నాయి. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 11, 12 ద్వారా మల్లన్న సాగర్ నుంచి ఎగువ మానేరుకు గోదావరి జలాలను ఎత్తిపోస్తున్నారు. 32 అడుగుల ఎత్తు ఉన్న నర్మాల ప్రాజెక్టులోకి మూడేళ్లుగా గోదావరి జలాలు భారీగా చేరుతున్నాయి. మండుటెండల్లో మత్తడి దూకి ఎస్సారార్ జలాశయంవైపు పరుగులు తీస్తున్నాయి. దీంతో 50 కిలోమీటర్ల పొడవునా భూగర్భజలాలు ఉబికి రావడమే కాకుండా, రెండు వైపులా పచ్చదనం పరుచుకుంటున్నది. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న మంత్రి కేటీఆర్ కార్మిక క్షేత్రానికి పర్యాటక శోభను తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. దాదాపు 70 కోట్లతో రామప్ప గుట్టల నుంచి బ్రిడ్జి వరకు కరకట్టను నిర్మించారు. వాగు పక్కనే ఉన్న పంట చేలకు నష్టం కలుగకుండా కరకట్టను నిర్మించారు. బ్రిడ్జి నుంచి సాయిబాబా ఆలయం వరకు కుడివైపు మరో కరకట్ట నిర్మిస్తున్నారు. సుమారు మూడు కిలో మీటర్ల పొడవు, 60 ఫీట్ల వెడల్పుతో వాగు ఒడ్డున నిర్మిస్తున్న కరకట్ట కోసం తొలి విడుతగా 30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. కరకట్టపై పార్కులు, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్, యోగా సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. బతుకమ్మ ఘాట్, అంబాభవానీ, సాయిబాబా ఆలయాలు, బ్రిడ్జి సమీపంలో పార్కుల ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తున్నారు. ఆలయాలకు వచ్చే భక్తులు కొంత సేపు సేద తీరేలా పార్కులకు రూపకల్పన చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వరంగల్ భద్రకాళీ చెరువు మాదిరిగా బతుకమ్మ ఘాట్ వద్ద పెద్ద పార్కును ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. ఈ మేరకు ఇరిగేషన్, పర్యాటక శాఖ అధికారులు గత ఆరు నెలల కింద సిరిసిల్లను సందర్శించారు. మానేరు తీరంలో పార్కులు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో స్థలాలను పరిశీలించారు. సాయిబాబా గుడి నుంచి బతుకమ్మ ఘాట్ వరకు కరకట్ట పనులు శరవేగంగా సాతుండగా, అక్కడి నుంచి బ్రిడ్జి వరకు పనులు చేపట్టాల్సి ఉన్నది. పర్యాటక, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. పండుగల వేళ మానేరు నదిలో పుణ్యస్నానాలు చేసేందుకు ప్రత్యేక పుష్కర ఘాట్లు నిర్మించనున్నారు. ధర్మపురి, కాళేశ్వరం వెళ్లాల్సిన అవసరం లేకుండా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న మానేరులోనే స్నానాలు, మొక్కులు తీర్చుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. నదిలోకి దిగేందుకు కరకట్ట వద్ద మెట్లు నిర్మించనున్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో నీటి వృథాకు 'చెక్'..

# సాగునీటి గోస తీర్చిన రాష్ట్ర సర్కారు



ఆదిలాబాద్, : ఉమ్మడి రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉండేది. జిల్లాలో రైతులు వానకాలంలో 5 లక్షల ఎకరాల్లో పత్తి, కంది, సోయాబీన్, ఇతర పంటలు పండిస్తారు. గతంలో వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేసేవారు. పంటలకు సరిపడా వర్షాలు పడితే కానీ పంట చేతికి వచ్చేది కాదు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు పంటలను నష్టపోవాల్సి వచ్చేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం జిల్లాలోని రైతులకు సాగునీరు అందించడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. ప్రాజెక్టులు, చెరువుల నిర్మాణాలు చేపట్టింది. సాత్నాల ప్రాజెక్టు ఆధునీకరణ పనులు చేపట్టడంతో చివరి ఆయకట్టుకు నీరు అందుతున్నది. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా 208 చెరువులకు మరమ్మతులు చేపట్టగా.. 45 వేల ఎకరాల ఆయకట్టు పెరిగింది. గత ప్రభుత్వాలు జిల్లాలో పుష్కలంగా నీటిని నిల్వచేసే అవకాశాలున్నా పట్టించుకోలేదు. దీంతో వానకాలంలో వర్షాలు పడినప్పుడు నీరంతా వృథాగా పోయేది. ఫలితంగా ఎండాకాలం ప్రారంభంలోనే భూగర్భజలాలు అడుగంటి సాగు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడేవారు. వర్షపు నీరు వృథాగా పోకుండా రైతులు, స్థానికులకు ఉపయోగపడడంతో పాటు పశువులకు తాగునీరు లభించేలా ప్రభుత్వం జిల్లాలో చెక్‌డ్యాంలను నిర్మించింది. జిల్లాలో మొదటి విడుతలో నిర్మించిన చెక్‌డ్యాంలు రైతులు, స్థానికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీంతో అధికారులు మరో 60 చెక్‌డ్యాంల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో వానకాలంలో ఏటా 1400 మిల్లీ మీటర్ల వరపాతం నమోదవుతున్నది. ఎత్తయిన ప్రాంతాలు, గుట్టలు, వాగులు, వంకల ద్వారా వర్షపునీరు వృథాగా పోతున్నది. 'పరుగెత్తే నీటికి నడక నేర్పు.. నడిచే నీటికి నిలకడ నేర్పు' నినాదంతో జిల్లాలో ప్రభుత్వం చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాకు మొదటి విడుతలో 47 చెక్‌డ్యాంలు మంజూరయ్యాయి. వర్షాకాలంలో నీటిని నిల్వచేసి రైతులకు ఉపయోగపడేలా చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణాలను నీటి పారుదలశాఖ అధికారులు పూర్తి చేశారు. ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్ సబ్ డివిజన్‌లో వీటి నిర్మాణాలు చేపట్టారు. ఆదిలాబాద్ సబ్‌డివిజన్‌లో 15 చెక్‌డ్యాంలు, ఇచ్చోడ సబ్‌డివిజన్‌లో 17, ఉట్నూర్ సబ్‌డివిజన్‌లో 15 చొప్పున నిర్మించారు. ఇందుకోసం రూ.126.48 కోట్లను ఖర్చు చేశారు. వానకాలంలో కురిసిన వర్షాలతో చెక్‌డ్యాంలు నిండు కుండల్లా మారాయి. యాసంగిలో 8,819 ఎకరాలకు వీటి ద్వారా సాగు నీరు అందనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. చెక్‌డ్యాంల నీటిని రైతులు మోటర్ల ద్వారా తీసుకొని స్ప్రింకర్ల ద్వారా పంటలకు పెడుతున్నారు. సర్కారు అందించిన సాయంతో తాము రెండో పంటను సాగు సాగుచేసుకునే అవకాశం లభించిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాంలతో భూగర్భ నీటిమట్టం పెరిగి ఎండాకాలంలో స్థానికులకు తాగునీటి సమస్య ఉండదు.

# రైతుబంధు సాయమేదీ..

## 2వేల మంది రైతులకు తప్పని ఎదురుచూపులు



నారాయణపేట:ప్రభుత్వం అన్నదాతలకు పెట్టుబడి సాయంగా అందజేస్తున్న రైతుబంధుకు ఎదురు చూపులు తప్పడం లేదు. ప్రతియేటా వానాకాలం, యాసంగిలో రైతన్నలకు పంట పెట్టుబడి కింద ఎకరాకు రూ.5వేల చొప్పున అందజేస్తూ అండగా నిలుస్తోంది. అయితే ప్రస్తుత యాసంగి కాలానికి సంబంధించి పూర్తి స్థాయిలో రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ కాలేదు. జిల్లా వ్యాప్తంగా మరో 2వేల మందికి రైతుబంధు సాయం అందాల్సి ఉంది. పెట్టుబడి సాయం ఎప్పుడు వస్తుందా అంటూ ఎదురు చూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో 1.61లక్షల మందికి పెట్టుబడి సాయం.. : జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు 1,63,437 మంది రైతులను అర్హులుగా గుర్తించారు. వీరందరికిగాను రూ.220.09 కోట్లు జమకావల్సి ఉండగా ఇందులో 1,61,436 మంది రైతులకు రూ.206.37 కోట్ల పంట సాయం అందింది. మరో 2001 మంది రైతులకు రైతుబంధు సాయంజమకావల్సి ఉంది. వానాకాలం పంట పెట్టుబడి సాయం వందశాతం రైతులకు అందింది. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇంకా పూర్తి స్థాయిలో అందకపోవడంతో పెట్టుబడి సాయం అందని రైతన్నలు ఎదురు చూపులు చూస్తున్నారు. జిల్లాలో రైతులకు రైతుబంధు సాయం ఇంకా పూర్తి స్థాయిలో అందలేదు. ప్రభుత్వ పరంగా సాయం అందించడంలో కొంత జాప్యం జరుగుతోంది. 2 వేల మందికి సంబంధించి రూ.14కోట్లు పెట్టుసాయం అందాల్సి ఉంది. త్వరలోనే రైతులందరికీ పెట్టుబడి సాయం ఖాతాల్లో జమయ్యే అవకాశం ఉంది.

# రూ.లక్షల్లో ఆదాయం.. అవస్థలమయం




కొత్తకోట:నీడ లేక వ్యాపారులు, రైతులు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ కూరగాయలు, సరకులు విక్రయించుకోవాల్సి వస్తోంది. జిల్లాలో అతిపెద్ద సంతలుగా పేరొందిన పెబ్బేరు, వనపర్తి, కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్‌తో పాటు మండల కేంద్రాల్లో జరిగే సంతలకు చుట్టూ పది గ్రామాల ప్రజలు కొనుగోళ్లకు వస్తుంటారు. కూరగాయలు విక్రయించే రైతులకు, చిరు వ్యాపారులకు ఎక్కడ చోటు దొరికితే అక్కడ కూర్చుని సరకులు విక్రయిస్తుంటారు. వారికి, కొనుగోలుదారులకు కనీసం తాగునీటి వసతి కూడా కల్పించలేదు. రాత్రి 8 గంటల వరకు వ్యాపారం జరిగే ఇక్కడ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. జిల్లా వ్యాప్తంగా సంతల నిర్వహణకు ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. పెబ్బేరులో మాత్రమే ప్రభుత్వ స్థలం నిర్వహిస్తున్నారు. మిగతా చోట్ల పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్యాక్రాంతమవుతున్నాయి. మండల కేంద్రాలు, పుర పాలికల్లో వారాంతపు సంతలకు ప్రాధాన్యం పెరిగి పోతున్నప్పటికీ ప్రత్యేకంగా స్థలం కేటాయించక వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తకోటలో పాతికేళ్ల కిందట స్థిరాస్తి వ్యాపారుల ప్లాట్లలో నిర్వహించడం మొదలెట్టారు. నేడు ఆ స్థలం ఇళ్ల మధ్య ఇరుకుగా మారినా నిర్వహణ సంత మాత్రం అక్కడే జరుగుతోంది. మదనాపురంలో రోడ్లపై సాగిస్తున్నారు. స్థలాల కేటాయింపు జరిగితే ఉపాధిహామీ పథకంలో సంతల వద్ద సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం ఉంది. ఇందులో భాగంగా పంచాయతీలు రూ.3 లక్షలు సమకూర్చితే ఉపాధి నిధులు రూ.7 లక్షలు జమచేసి మొత్తం 10 గదుల షెడ్లు నిర్మించుకోవచ్చు. రూ.5 లక్షలు సమకూర్చితే రూ.10 లక్షలు ఉపాధి హామీ నుంచి విడుదల చేసి 15 షెడ్లు నిర్మించే అవకాశం ఉంది. అధికారులు దృష్టి సారిస్తే ఇటు వ్యాపారులకు అటు వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుంది. పెబ్బేరు సంత ఆదాయం ఏడాదికి రూ.3 కోట్లు. ఇక్కడ కనీసం మరుగుదొడ్లు కూడా లేవు. కొత్తకోట సంత ఆదాయం రూ.10 లక్షలు వరకు ఉంటుంది. ప్రైవేటు వ్యక్తుల స్థలంలో నిర్వహిస్తుండటంతో మంచినీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు లేవు. వనపర్తి ఆదాయం రూ.10 లక్షలు ఉంటుంది. ఎక్కడా ప్రత్యేక వసతులు లేవు. అమరచింతలో రోడ్డుపైనే సంత నిర్వహిస్తున్నారు. ఆత్మకూర్ సంత ఆదాయం రూ.3. లక్షలు ఉంటుంది. ఎలాంటి వసతులు కనిపించవు. మదనాపురంలో రోడ్లపైనే వ్యాపారం జరుగుతుంది. రూ.1.50 లక్షలు ఆదాయం సమకూరుతున్నా వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

# వంతెన నిర్మాణానికి 'కటాక్ష'మేదీ



వరంగల్: ములుగు జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లే రాదారి. రామప్పకు యునెస్కో గుర్తింపు దక్కడంతో దేశ విదేశాల పర్యాటకులు ఓరుగల్లు మీదుగా ఈ దారి గుండానే రావాలి. మేడారం జాతర వచ్చిందంటే లక్షలాది ప్రజలు రాకపోకలు సాగించే రాచబాటా ఇదే. పైగా ఇది 163వ జాతీయ రహదారి. దీనిపై ప్రయాణికుల సౌకర్యార్థం ఒక వంతెన నిర్మాణానికి మాత్రం పెద్దల కటాక్షం లభించడం లేదు. కటాక్షపూర్ శివారులో జాతీయ రహదారి గుండా నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. భారీ వర్షం కురిసినప్పుడు కొద్దిరోజుల పాటు రహదారి పక్కనే ఉన్న చెరువు మత్తడి ప్రవహించగానే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గతేడాది వరంగల్ జిల్లా ఆరెపల్లి శివారు నుంచి గుడెప్పాడ్ వరకు, నీరుకుళ్ల క్రాస్ నుంచి ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం వరకు కేంద్ర ప్రభుత్వం రూ.314 కోట్ల నిధులతో నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నా కటాక్షపూర్ వంతెన నిర్మాణా నికి మాత్రం మోక్షం కలగడం లేదు. కటాక్షపూర్ చెరువు వంతెన ముందుగా నిర్మించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టాలని ప్రయాణికులు, గ్రామస్థులు కోరుతున్నారు. వచ్చేది వానాకాలం, వర్షాలు మొదలయ్యాయంటే వరద రహదారిపై పోటెత్తుతుంది. ఇప్పటికే గుంతలమయంగా మారడంతో రహదారి పూర్తిగా దెబ్బతింది. గతేడాది ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండ నుంచి రోడ్డు మార్గంలో భద్రాచలం వెళ్లారు. ఈ క్రమంలో ఆత్మకూరు మండల కటాక్షపూర్ చెరువు వద్దకు రాగానే తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకోని త్వరలో పనులు పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణపనులు ఆరెపల్లి నుంచి గుడెప్పాడ్ వరకు, నీరుకుళ్ల క్రాస్ నుంచి గట్టమ్మ వరకు ప్రారంభించాం. కటాక్షపూర్ వంతెన పనులకు సబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. నెల రోజుల్లో పనులు ప్రారంభిస్తాం.

# రామప్ప చెరువు.. కల్పతరువు



ములుగు:కాకతీయులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్మించిన రామప్ప సరస్సు ఉమ్మడి వరంగల్ జిల్లాకు కల్పతరువుగా మారింది. రిజర్వాయర్‌గా మారిన రామప్ప 2.912 టీఎంసీల సామర్థ్యంతో సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తోంది. గోదావరి జలాలను ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు తరలించేందుకు కేంద్రంగా మారింది. ఆయకట్టు పరిధిలోని పంట పొలాలకే కాకుండా ఎగువ భాగంలోని నర్సంపేట సమీపంలోని పాకల సరస్సుకు, నల్లబెల్లి మండలం శివారులోని రంగాయచెరువుకు, గణపురం మండలంలోని వంగపెల్లి చెరువు, గణపసముద్రం చెరువులకు నీటిని అందిస్తోంది. మిషన్ భగీరథ పథకం ద్వారా ములుగు, వెంకటాపూర్ మండలాలతో పాటు గణపురం, గోవిందరావుపేట మండలాల్లోని కొన్ని గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు తీరుస్తోంది. కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ఎత్తిపోతల పథకం నుంచి పైపులైన్ల ద్వారా రామప్పకు నీటి పంపింగ్ కొనసాగుతోంది. కాకతీయుల గొలుసుకట్టు నిర్మాణంలో ఒకటైన రామప్ప సరస్సుకు ఒకప్పుడు కేవలం వర్షాలే నీటి వనరు. కొన్ని సంవత్సరాల క్రితం సరస్సు ఎండిపోయే దశకు కూడా వచ్చింది. పెద్ద చెరువు అయినప్పటికీ ఒక్క పంటకు మాత్రమే సాగునీరందించిన రోజులు ఉండేవి. కానీ మూడేళ్ల నుంచి నీటికి కొరత లేకుండా పోయింది. ఇకపై నుంచి నిరంతరం 20 అడుగులకు తగ్గకుండా నీటిమట్టం ఉండేందుకు నీటిపారుదలశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. రామప్ప సరస్సులో యాసంగి తైంబదీ సమయంలో 2,251 ఎంసీఎఫ్టీ(మిలియన్ క్యూబిక్ ఫీట్)ల నీటి నిల్వ ఉంది. దాంతో రామప్ప ఆయకట్టుకు అవసరమైన 1280 ఎంసీఎఫ్టీలతో పాటు మిషన్ భగీరథ, ఇతర లోటుపాట్లకై 239 ఎంసీఎఫ్టీలకు నీటి పారుదల శాఖ అధికారులు అనుమతి ఇచ్చారు. రిజర్వాయర్ ఎగువ భాగంలోని నర్సంపేట పాకాల సరస్సుకు 1050 ఎంసీఎఫ్టీ, నల్లబెల్లి మండల శివారులోని రంగాయచెరువుకు ఫేజ్-3లోని ప్యాకేజీ 4 పైపులైను ద్వారా 200 ఎంసీఎఫ్టీ, భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని వంగపెల్లి చెరువు, గణపసముద్రాలకు సాగునీటి కోసం గ్రావిటీ కెనాల్ ద్వారా 100 ఎంసీఎఫ్టీల నీటిని అందించాల్సిందిగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు రామప్పలోకి 1084 ఎంసీఎఫ్టీ నీరు అవసరమని స్థానిక నీటిపారుదల శాఖ అధికారులు సమాచారం ఇవ్వడంతో ఈనెల 13న భీంఘన్‌పూర్ చెరువు నుంచి ఒకపైపు లైను ద్వారా గోదావరి జలాలను వదిలారు. దాంతో ఎగువ ప్రాంతాలకు నీటి తరలింపు ప్రక్రియ మొదలైంది. వచ్చిన నీరు వచ్చినట్లు పంపింగ్ జరిగినప్పటికీ రామప్పలో 10 ఇంచుల మేర నీటి మట్టం పెరిగింది.

# నిధులున్నా నిరుపయోగం!



సంగారెడ్డి :రెండేళ్లు జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. చాలా చోట్ల రహదారులు, వంతెనలు శిథిలమయ్యాయి. ఆయా దారుల్లో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళల్లో ఎక్కడ గుంతలున్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాంటి రోడ్లను బాగు చేసేందుకు ఫ్లడ్ డ్యామేజ్ రిపేరింగ్(ఎఫ్‌డీఆర్) కింద రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబరులో భారీగా నిధులు మంజూరు చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. క్షేత్ర స్థాయిలో ఆయా పనులు చేసేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపకపోవడం సమస్యగా మారింది. కొన్ని చోట్ల పనులు మధ్యలోనే నిలిచిపోగా.. మరికొన్నింటికి ఇంకా టెండర్ల ప్రక్రియ పూర్తికాలేదు. సంగారెడ్డి, అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరు, నర్సాపూర్(హత్నూర) నియోజకవర్గాల్లోని రహదారులు వానాకాలంలో కోతకు గురయ్యాయి. చాలా చోట్ల గుంతలు దర్శన మిస్తున్నాయి. ఆర్‌అండ్‌బీ పరిధిలో 43 రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం రూ.80.44 కోట్లు మంజూరు చేసింది. వీటితో పాటు వారధులు, కల్వర్టుల నిర్మాణాలకు నిధులిచ్చారు. గత డిసెంబరు నుంచి ఇప్పటి వరకు కేవలం 28 పనులకే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మిగిలిన వాటికి అతీగతి లేదు. పంచాయతీరాజ్ విభాగంలోని పనులదీ ఇదే పరిస్థితి. రహదారులు, వారధుల పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపడం లేదని సురేశ్(ఆర్‌అండ్‌బీ ఈఈ) జగదశ్వర్ (పీఆర్ ఈఈ) పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు టెండర్లు పిలిచామన్నారు. స్పందన లేకపోవడం సమస్యగా మారిందన్నారు. వారిని ఒప్పించి.. గత డిసెంబరు నుంచి ఇప్పటి వరకు కేవలం 28 పనులకే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మిగిలిన వాటికి అతీగతి లేదు. పంచాయతీరాజ్ విభాగంలోని పనులదీ ఇదే పరిస్థితి. రహదారులు, వారధుల పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపడంపనులు చేయించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. హత్నూర మండలం దౌల్తాబాద్ నుంచి చిట్కుల్ వరకు 4.05 కిలో మీటర్ల రహదారి బలోపేతానికి రూ.1.40 కోట్లు మంజూరయ్యాయి. పలుమార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రాలేదు. లి కంది మండలం కాశీపూర్ నుంచి దోభీపేట వరకు రోడ్డు పనులకు రూ. కోటి మంజూరయ్యాయి. ఇప్పటి వరకు 10 సార్లు టెండర్లు పిలిచినా ప్రయోజనం లేదు. లి సదాశివపేట మండలం నిజాంపూర్‌లో రహదారిని బాగు చేయడానికి రూ.70 లక్షలు నిధులొచ్చినా.. పనులు చేపట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. లి రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో అయిదు వారధుల నిర్మాణానికి రూ.కోట్లలో నిధులు మంజూరయ్యాయి. మూడు వారధుల పనులకు టెండర్లు పిలిచారు. మరో రెండు పనులు చేపట్టడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఆయా పనులు చేపట్టేందుకు ప్రస్తుతం అనువైన కాలం. వానాకాలం నాటికి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నా.. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు.

# గొర్రెల పంపిణీపై స్పష్టత కరవు



సంగారెడ్డి టౌన్: అయినప్పటికీ మాంసం దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితి నుంచి ఎగుమతుల స్థాయికి చేరాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇదే ఉద్దేశంతో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా జీవాల పెంపకందారులకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు వీలవుతోంది. జిల్లాలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న 30,896 మందికి గొర్రెలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. 2017-18 నుంచి పంపిణీ కొనసాగుతోంది. నిధుల లేమితో పంపిణీలో జాప్యం జరుగుతోంది. ఇప్పటివరకు 19,178 యూనిట్లు మాత్రమే గ్రౌండింగ్ చేశారు. ఒక్కో యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఉంటాయి. యూనిట్‌కు గతంలో రూ.1.25లక్షలు ఉండగా ఇటీవల రూ.50వేలు పెంచడంతో.. ఆ మొత్తం రూ.1.75 లక్షలకు చేరింది. యూనిట్ విలువ పెంపుతో ప్రభుత్వం 75శాతం.. అంటే రూ.1,31,250 రాయితీ కింద అందిస్తోంది. లబ్ధిదారుడు తన వాటా కింద డీడీ రూపంలో రూ.43,750 చెల్లించాల్సి ఉంటుంది. డీడీల విధానంలో మార్పులు చేశారు. లబ్ధిదారు బ్యాంకు ఖాతా నుంచే నేరుగా చెల్లింపుల విధానాన్ని మూడు నెలల కిందట తీసుకొచ్చారు. కొత్త విధానంలో 700 మంది లబ్ధిదారులు తమ వాటా కింద రూ.3.06కోట్లు చెల్లించారు. మూడు నెలలు దాటినా గొర్రెల పంపిణీ ఊసే లేదు. గొర్రెల యూనిట్ మంజూరైతే ఆర్థిక ఉన్నతికి బాటలు పడతాయన్న ఆశతో అప్పులు చేసి వాటాధనం చెల్లిస్తే గ్రౌండింగ్‌కు నిధులు విడుదల కాకపోవడంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాటాధనం చెల్లించిన వారికి గొర్రెల పంపిణీ కోసం నిధుల విడుదల కావాల్సి ఉంది. నిధులు రాగానే గ్రౌండింగ్ ప్రక్రియకు చర్యలు తీసు కుంటాం. ఎవరు ముందు వాటాధనం చెల్లించారో వారికే ప్రాధాన్యం ఇస్తాం. అధికారుల బృందం, లబ్ధిదారుల ఆధ్వర్యంలో గొర్రెల కొనుగోలు ప్రక్రియ ఉంటుంది.

# వడివడిగా..మహా ప్రస్థానం పనులు



బంజారాహిల్స్, : పంజాగుట్ట హిందూ శ్మశాన వాటికలో.. ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మహా ప్రస్థానం పనులు వడివడిగా సాగుతున్నాయి. రూ.3కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు మూడేళ్ల క్రితమే సుమారు 70శాతం పూర్తయ్యాయి. అయితే స్థానికంగా ధోబీఘాట్ బస్తీవాసుల అభ్యంతరాలు, రోడ్డు సమస్యలతో పనులు పూర్తి కాలేదు. ఇటీవలే అడ్డంకులు తొలగిపోవడంతో పదిరోజుల నుంచి పనులు తిరిగి ప్రారంభమయ్యాయి.ఎంతో కాలంగా పనులు మహా ప్రస్థానంలో ముందుకు సాగడం లేదంటూ మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదులు అందడంతో ఈ పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. గత పదిహేనురోజులుగా పంజాగుట్టలో మహాప్రస్థానం నిర్మాణం పనులను తిరిగి ప్రారంభించారు.

ఆధునిక హంగులతో సిద్ధం: పంజాగుట్టలో ప్రస్తుతం ఉన్న హిందూ శ్మశాన వాటిక వెనక భాగంలో అత్యాధునిక హంగులతో ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనులు చేస్తున్నారు. నాలుగు దహనవాటికలో పాటు విద్యుత్ దహన వాటికను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు అస్థికలు భద్రపరిచే లాకర్లు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. అంత్యక్రియలకు వచ్చేవారు కూర్చునేందుకు వీలుగా గ్యాలరీల నిర్మాణం చేపట్టారు. వీటితో పాటు బాత్‌రూమ్‌లు, స్నానాల గదులు, తాగునీటి వసతితో పాటు కెఫెటేరియాను ఏర్పాటు చేయనున్నారు. శ్మశానవాటికలో పచ్చదనం పెంచడంతో పాటు ఆకర్షణీయమైన పచ్చిక బయళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులన్నీ మార్చి నెలాఖరుకు పూర్తిచేసి మంత్రి కేటీఆర్‌తో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

మార్చిలో పనులు పూర్తి చేస్తాం: పంజాగుట్ట శ్మశానవాటికలో అత్యాధునిక రీతిలో ఫీనిక్స్ ఫౌండేషన్ నిర్మిస్తున్న మహా ప్రస్థానం పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. జీహెచ్ఎంసీ తరపున ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నాం. ధోబీఘాట్ బస్తీ వాసుల కోరిక మేరకు ప్రత్యామ్నాయంగా రోడ్డు ఏర్పాటు చేస్తున్నాం. దీంతో పాటు చిన్న చిన్న సివిల్ వర్క్స్ కూడా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో త్వరలోనే పూర్తిచేస్తాం. మార్చి నెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేస్తాం.

# బీజేపీ నయా రాజకీయం

**అమరావతి:** బీజేపీ మత రాజకీయాలు అయిపోయింది. అందుకనే కుల రాజకీయాలు మొదలుపెట్టింది. మతం పేరుతో జనాలను రెచ్చగొట్టేందుకు ఎంత ప్రయత్నించినా ఉపయోగం లేకపోయింది. మత రాజకీయాలను పట్టుకుని ఊగలాడితే ఉపయోగం లేదని అర్థమైపోయినట్లుంది. అందుకనే వెంటనే కుల రాజకీయాలకు కమలనాదులు షిఫ్టయిపోయారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్ కావాలని బీజేపీ చీఫ్ సోమువీర్రాజు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లే కాపులకు కూడా 5 శాతం రిజర్వేషన్ ఎందుకివ్వకూడదంటు పెద్ద లా పాయింటే పట్టుకున్నారు. రిజర్వేషన్ల విషయంలో ముస్లింలను పరిగణలోకి తీసుకున్నపుడు కాపులను మాత్రం ఎందుకు తీసుకోకూడదంటు జగన్మోహన్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వానికి ముస్లింలపైన ఉన్న ప్రేమ కాపులపై ఎందుకు లేదంటు నిలదీశారు. వీర్రాజు వాలకం చూస్తుంటే వైసీపీ నుండి కాపులను దూరం చేయాలని పెద్ద ప్లానే వేసినట్లుంది. కాపులకు రిజర్వేషన్ అంశంపై తనకు ప్రభుత్వం సమాధానం చెప్పి తీరాలంటు అదేదో సినిమాలో డైలాగు చెప్పినట్లు వీర్రాజుడిమాండ్ చేశారు. సోము మరచిపోయిందేమంటే ముస్లింలు బీసీ క్యాటగిరిలోకి వచ్చినట్లు కాపులు రారు. బీసీ క్యాటగిరిలోకి వస్తారు కాబట్టే ముస్లింలకు రిజర్వేషన్ సాధ్యమైంది.మరి కాపులకు రిజర్వేషన్ పరిధిలోకి రారని వీర్రాజుకు తెలీదా కాపులకు రిజర్వేషన్ అని చంద్రబాబునాయుడు హడావుడి చేసిన విషయం



మరచిపోయినట్లున్నారు. చంద్రబాబు ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్ కల్పించటాన్ని సుప్రింకోర్టు కొట్టేసిన విషయం బహుశా వీర్రాజు మరచిపోయినట్లున్నారు. వీర్రా వ్యవహారం చూస్తుంటే కాపులకు రిజర్వేషన్ పేరుతో మళ్ళీ ఏదో అలజడి మొదలుపెడదా మని చూస్తున్నట్లే ఉంది. ముద్రగడ పద్మనాభం ఇలాంటి ఆందోళనలు చేస్తేనే తునిలో రత్నాచల్ రైలు తగలబడింది. కాపుల విషయంలో ముద్రగడకు ఎంతోకొంత కమిట్మెంట్ ఉంది కాబట్టే ఆమత్రమైనా ఆందోళనలు చేయగలిగారు. మరి వీర్రాజుకు అంత చిత్తశుద్ది ఉందా రిజర్వేషన్లను ఒకసారి కోర్టు కొట్టేసిన తర్వాత అసలు వీర్రాజు డిమాండు చెల్లుతుందా అని తెలుసుకోవాలి.

# విశాఖ జిల్లాలో పిల్లలతో పాటు బావిలోకి దూకిన తల్లి



విశాఖ:డబ్బు విషయంలో నెలకొన్న వివాదం తీవ్ర విషాదాంతంగా మారింది. ఆర్థిక సమస్యలతో భార్యభర్తల మధ్య మొదలైన గొడవలో తీవ్ర మనస్తాపం చెందిన తల్లి.. తన ఇద్దరు పిల్లలతో సహా బావిలోకి దూకేసింది. ఈ ఘటన విశాఖ జిల్లాలో చోటుచేసుకుంది. విశాఖ జిల్లా రోలుగుంట మండలం జె.నాయుడుపాలేనికి చెందిన గడదాసు నాగరాజుకు.. అదే మండలం వడ్డిప గ్రామానికి చెందిన సాయితో ఆరేళ్ల క్రితం వివాహమమైంది. నాగరాజు ఆటో డ్రైవర్‌గా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి భాను (4), పృథ్వీ రాజ్ (2) జన్మించారు. ఆటో డ్రైవర్ కావడంతో అంతంమాత్రంగా వచ్చే

**ముందు పిల్లలను తోసి ఆ తర్వాత భయపడిన తల్లి మెట్లు పట్టుకుని వేలాడిన తల్లి.. ఇద్దరు పిల్లలు మృతి**

ఆదాయంతో నిత్యం ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో భార్యా, భర్తల మధ్య తరచూ వాగ్వాదం జరుగుతుండేది. ఇటీవల బంగారం కొనే క్రమంలో భార్యభర్తల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఈ క్రమంలో ఆదివారం అర్థరాత్రి ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణ వల్ల తన పిల్లలను తీసుకుని భార్య సాయి హడావిడిగా బయటకు వెళ్లిపోయింది. తిరిగి తనే వస్తుందని భావించిన నాగరాజు పట్టించుకోలేదు. అయితే సాయి తన పిల్లలైన భాను, పృథ్వీలను తీసుకుని సమీపంలో ఉండే బావి వద్దకు వెళ్లింది. ముందు పిల్లలను బావిలో పడేసి, తరువాత తనూ దూకేసింది. ఈ ఘటనలో చిన్నారులు మృతి చెందగా.. దూకిన తర్వాత భయపడ్డ తల్లి సాయి బావిలో మెట్టుపట్టుకుని వేలాడుతూ ఉండిపోయింది. ఉదయం అటుగా వస్తున్న మనుషుల శబ్దం విని సాయి గట్టిగా కేకలు వేయడంతో వారంతా వచ్చి జరిగిన విషయాన్ని తెలుసుకుని అప్పటికే చనిపోయిన చిన్నారులతో పాటు తల్లిని బయటకు తీశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# కొత్త పథకాల కోసం సర్వే

విశాఖపట్టణం,: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పథకాలు అందుకునే లబ్ధిదారులపై కొత్త సర్వే ప్రారంభం కానుంది. ఇప్పటివరకు నిర్వహించిన సాధికారత సర్వే స్థానంలో దీనిని నిర్వహించనున్నారని సమాచారం. మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో దీనిని నిర్వహించనున్నట్లు సమాచారం. కొత్త సర్వే నిర్వహణపై సచివాయాల కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిసింది. పథకాలు అందుకుంటున్న వారిలో అనర్హులు ఎక్కువగా ఉన్నట్లు గతం నుంచి అధికారులు చెబుతున్నారు. ఆస్తులు ఉన్న వారు కూడా ఈ పథకంలో లబ్ది పొందుతున్నట్లు వారంటున్నారు. ఈ నేపథ్యంలోనే మొత్తం వివరాలు సేకరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. లబ్దిదారుల ఇళ్లకు కార్యదర్శులు, వాలంటీర్లు వెళ్లి వారి వివరాలు సమూలంగా సేకరించాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానంగా వారికున్న భూములు, దేనికైనా పన్నులు చెల్లిస్తున్నారా, వారు వినియోగిస్తున్న విద్యుత్ వివరాలు సేకరించనున్నారు. లబ్దిదారుల ఇళ్లలో అద్దెకు ఎవరైనా ఉంటున్నారా, ఆ ఇళ్లలో ఎన్ని విద్యుత్ మీటర్లు వినియోగిస్తున్నారన్నది కూడా సేకరించనున్నట్లు తెలిసింది. ఒక వేళ ఒకటికన్నా ఎక్కువ మీటర్లు ఉన్న వాళ్ళు, వాటిపై ధృవీకరణ పత్రాలు ఇవ్వాల్సి ఉంటుంది. లేదంటే తమ పరిధిలోని విద్యుత్ శాఖ ఏఇ వద్దకు వెళ్లి వాటిని తొలగించుకోవాల్సి ఉంటురది. ఇదే సమయంలో భూమి ఉరటే ఎరత ఉరది, అది సాగుభూమా, నివాస భూమా అన్నది చెప్పాల్సి ఉరటుంది. ఉన్నా పథకాల కోసం లేదని చెబితే ఆ విషయాన్ని యాప్‌లో పొందుపరిచి, లబ్దిదారుల వేలిముద్ర తీసుకుంటారు. ఇదే సమయంలో లేదని చెప్పిన వారికి భూమి ఉన్నట్లు తరువాత కాలంలో తేలితే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెబుతున్నారు. ఈ సర్వే నిర్వహణ బాధ్యతలను రెవెన్యూ, ప్రణాళిక, ఆర్థిక, ఐటి, గ్రామ, వార్డు సచివాలయాల శాఖలపై ఉంటుందని సమాచారం. ఈ సర్వే ప్రారంభమయ్యాక ఆయా శాఖల అధికారులు సమాచారాన్ని క్రోడీకరించి, నిజమైన లబ్దిదారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిసింది. ఈ సర్వేను వాస్తవంగా ఫిబ్రవరి నెల్లోనే ప్రారంభించాలని ఆలోచన చేసినప్పటికీ యాప్‌లో తలెత్తిన కొన్నిసాంకేతిక సమస్యల కారణంగా మార్చి, ఏప్రిల్ నెలలకు వాయిదా వేసినట్లు తెలిసింది.

## గుట్టలో బ్రహ్మోత్సవాలు

యాదాద్రి: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అనుబంధ అలయమైన పాతగుట్ట నారసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం స్వామి వారు హనుమంత వాహన సేవలో శ్రీరాముడిగా భక్తులకు దర్శనమి చ్చారు. స్వామివారి సేవనుపాతగుట్ట ఆలయ తిరువీధుల్లో ఉరేగించా రు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎన్ గీత, ప్రధానార్చకులు మోహణాచార్య లు, ఆలయ అధికారులు భాస్కర్, రఘు పాల్గొన్నారు.

**గోపాల్ రావు పేట దుకాణదారులు గ్రామ పంచాయతీకి సహకరించాలి: సర్పంచ్ కర్ర సత్యప్రసన్న**

రామడుగు: రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో దుకాణదారులు రోడ్డు పైన పెట్టిన వస్తువులను కార్యదర్శి బుర్ర ప్రసాద్ కారోబార్ శ్రీనివాస్ పంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ డబుల్ రోడ్డు డ్రైనేజీ పై దుకాణదారులు వాడుకోవటం వలన రోడ్డు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నందున ప్రయాణికుల చాలా ఇబ్బంది పడుతున్నారు అని సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న అన్నారు.

# రాజ్యాంగం మార్చాలనే డిమాండ్లో కేసీఆర్ కొత్త ట్విస్ట్

**హైదరాబాద్, :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలనే సంచలన డిమాండ్ ను తెలంగాణ సీఎం కేసీఆర్ చేయడం అనంతరం ఈ విషయంలో అనుకూల – ప్రతికూల వివిధ వర్గాల నుంచి దేశ వ్యాప్త చర్చ జరగడం తెలిసిన సంగతే. అయితే దీనిపై కేసీఆర్ మళ్లీ రియాక్టయ్యారు. దేశంలో ఉన్న దళితుల బాగోగుల కోసమే కొత్త రాజ్యాంగం రావాలని తాను కోరుకుంటున్నట్లు తెలంగాణ సీఎం కేసీఆర్ క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగం మార్చాలని తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న కామెంట్ల గురించి తాజాగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సీఎం కేసీఆర్ స్పందిస్తూ దేశం బాగుపడాలంటే... అందరికీ సమాన హక్కుల కోసం రాజ్యాంగం మారాలని అభిప్రాయపడ్డారు. 77 శాతం దేశ సంపద 90 శాతం మంది దగ్గర ఉండాలనే కొత్త రాజ్యాంగం కోరుకుంటున్నానని పేర్కొన్నారు. దళితుల రిజర్వేషన్లు 19% పెంచడానికి ఃఅల కుల గణన కోసం దేశమంతా దళితబంధు పెట్టడం కోసం కొత్త రాజ్యాంగం కావాలంటున్నానని తెలిపారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కోసం కొత్త రాజ్యాంగం రాయాలని కేసీఆర్ అన్నారు.

ప్రస్తుతం రచ్చరచ్చగా మారిపోయిన హిజాబ్ వివాదంపైనా తెలంగాణ సీఎం కేసీఆర్ మరోమారు స్పందించారు.

హిజాబ్ వివాదంపై ప్రధానితో పాటు దేశం మొత్తం మౌనం వహిస్తోందని ఆరోపించా రు. దేశ యువత మధ్య ఎందుకు విద్వేషాలు రగులుస్తున్నారని నిలదీశారు. శాంతిభద్రతలు కోరుకుందామా ఘర్షణలు కర్ఫ్యూలు కోరుకుందామా అనేది యువత ఆలోచించుకోవాలన్నారు. అంత ర్యుద్ధం చెలరేగితే దేశం గతేంటని.. కర్ణాటక పరిస్థితిదేశవ్యాప్తంగా వస్తే పరిస్థితి ఏంటని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. శాంతి లేని చోట పెట్టుబడులు ఎవరు పెడతారని కేసీఆర్ మండిపడ్డారు. బీజేపీ విద్వేషపూరిత మత రాజకీయాల గురించి యువత ఆలోచించాలని సీఎం కేసీఆర్ సూచించారు.

# ఆదిలాబాద్‌లో పర్యాటక రంగానికి పెద్దపీట

ఆదిలాబాద్: రెండేళ్ల నిరీక్షణకు ముగింపు పలికి, ఎట్టకేలకు ఒక ప్రైవేట్ సంస్థ రూపొందించిన సవివర ప్రాజెక్టు నివేదికను సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)–ఉట్నూర్‌కు సమర్పించింది. కుంటాల జలపాతాలు, ఉట్నూర్ మండలంలోని చారిత్రాత్మక గిరిజన కోట, పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మిట్టే, సప్తగుండాల జలపాతాల వంటి ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఈ నివేదికను సమర్పించారు. పనుల అంచనా వ్యయం రూ.9 కోట్లు కాగా, ఈ ప్రదేశాలు రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల నుండి కూడా పర్యాటకులను ఆకర్షించగలవని సంబంధింత అధికారులు అంటున్నారు. ట్రైబల్ కల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ (TCRTM), ట్రైబల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వింగ్ 2019లో మూడు పర్యాటక ప్రదేశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి నిధులు మంజూరు చేసింది. డీపీఆర్‌ని సిద్ధం చేయడానికి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఏజెన్సీని నియమించారు. అయితే నివేదిక తయారీలో జాప్యం చోటుచేసుకోవడంతో స్పాట్‌ల అభివృద్ధిపై ప్రభావం పడింది. ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి అంకిత్ మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితమే నివేదిక అందిందని తెలిపారు. గ్రాంట్ల సాయంతో మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టడం ద్వారా స్పాట్‌లను గతంలో కంటే ఆకర్షణీయమైన ప్రాంతాలుగా మార్చేందుకు



చర్యలు తీసుకుంటున్నారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తాం. కోట మరియు జలపాతాలు రూపాంతరం చెందుతాయి. ప్రఖ్యాతి గాంచిన కుంటాల జలపాతం సందర్శకులకు వసతి కల్పించేందుకు కాటేజీలు నిర్మించేందుకు రూ.3.98 కోట్లు కేటాయించినట్లు, ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, జలపాతం చుట్టూ కంచె ఏర్పాటు చేయనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం వ్యూపాయింట్‌లను అభివృద్ధి చేయనున్నారు. సహజ అద్భుతం ఒక పూరకం పొందుతుంది. 18వ శతాబ్దంలో ఉట్నూర్ పట్టణంలో రాజ్ గోండ్ రాజు హనమంత రాయుడు నిర్మించిన అద్భుతమైన గిరిజన కోటను రూ.3.50 కోట్ల నిధులతో హైదరాబాద్ శిల్పారామం తరహాలో తీర్చిదిద్దనున్నారు. జాతి తెగల సంస్కృతి, సంప్రదాయాలను తెలిపే ఛాయాచిత్రాలు, పెయింటింగ్స్, సంగీత వాయిద్యాలు, ఓపెన్ థియేటర్, మ్యూజియం వంటివి ఏర్పాటు చేస్తారు. కోట మరమ్మతులు చేయబోతున్నారు.

# దేశంలో పుంజుకుంటున్న ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ..

దేశంలో ఇంటర్నెట్ వినియోగం రోజురోజుకు పెరిగిపోతుంది. తక్కువ ధరకే టెక్నాలజీ వ్యవస్థ అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరు డిజిటల్ సేవలపై ఆధారపడుతున్నారు. ప్రభుత్వాలు సైతం పేపర్ వర్క్ నుంచి డిజిటల్ సేవలపై ఆధారపడుతుండడంతో ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ బలపడుతోంది. గతేడాది రెడ్ సీర్ అనే సంస్థ విడుల చేసిన నివేదిక ప్రకారం దేశంలో ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ 50 శాతం వృద్ధితో ముందుకు సాగుతోందని తెలిపింది. ఇది ఇలాగే కొనసాగితే 2030 సంవత్సరం నాటికి వన్ ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. దీంతో రాను రాను డిజిటల్ ఇండియాగా మారే అవకాశం ఉందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలన్నీ ఇప్పుడు డిజిటల్ మయంలోకి వెళ్లాయి. కొన్ని ప్రాంతాలు మినహాయిస్తే దాదాపు గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థ తిష్ట వేసింది. ప్రతి ఒక్కరు డిజిటల్ సేవలపై ఆధారపడుతున్నారు. ఆన్ లైన్ షాపింగ్ మొదలు డిజిటల్ కంటెంట్ వినియోగం కోసం ఇంటర్నెట్ పైనే ఆధారపడుతున్నారు. మనీ ట్రాన్స్ ఫర్ సైతం డిజిటల్ వ్యవస్థపైనే ఆధారపడుతున్నారు. అయితే ఈ సేవలను వినియోగించుకునేందకు వినియోగదారులు హైస్పీడ్ ఇంటర్నెట్ ను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కాస్త ఎక్స్పెండేచ్ అటూ ఇటైనా వినియోగదారులు వెనుకడుగు వేయడం లేదు ఈ పరిణామ క్రమంలో డిజిటల్ రంగానికి ఆర్థికంగా ప్లస్ పాయింట్ అవుతోంది.



రెడ్ సీవర్ వ్యవస్థాపకుడు సీఈవో అనిల్ కుమార్ మాట్లాడుతూ అయితే ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థకు ఈ–టైలింగ్ ఈ–హెల్త్ ఫుడ్ టెక్ ఆన్ లైన్ మొబైలిటీ క్విక్ కామర్స్ వంటి రంగాలు వినియోగ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిని సృష్టించడానికి కారణమైందని అన్నారు. వినియోగదారులను మూడు విభాగాలుగా విభజించారు. వీరి అవసరాలు జీత భత్యాలు ఇంటర్నెట్ తో వీరికి ఎలాంటి సంబంధం ఉంది అనే విషయాన్ని పరిగణలోకి తీసుకున్నారు. ఇంటర్నెట్ తో వారిసమస్యను ఎలా పరిష్కరించవచ్చు.. వారి ఆర్థిక వృద్ధి ఎలా సాధిస్తుంది.. అనే విషయాలపై రెడ్ సీర్ నివేదికను విడుదల చేసింది. రెడ్ సీర్ సీఈవో అనిల్ వినియోగదారులను మూడు విభాగాలుగా ఇలావిభజించారు. మెట్రో పాలిటన్ ప్రాంతాల్లో నివసించే 80 నుంచి 100 మిలియన్ల జనాభా కలిగిన వాళ్లు 12 వేల డాలర్ల కంటే ఎక్కవ వార్షికఆదాయాన్ని పొందుతున్నారు. రెండవ విభాగంలో 100 నుంచి 200 మిలియన్ల జనాభా ఉన్న వీరు సంవత్సరానికి 5 వేల నుంచి 12 వేల డాలర్ల వరకు పొందుతున్నారు. ఇక మూడో విభానికి చెందిన 400నుంచి 500మిలియన్ల జనాభాకలిగిన గ్రామీ ణ ప్రాంతాలు టైర్–2 నగరాల వార్షిక ఆదాయం 5 వేల డాలర్లు గా నిర్ధారించారు. ఇలా వీరి సమస్యలను పరిష్కరించేందుకు ఇంటర్నె ట్ ఎంతో అవసరమని రెడ్ సీర్ తెలిపింది. నేటి కాలంలో ప్రతి పనిని డిజిటల్ వ్యవస్థతో ముడిపెడుతున్నారు. అయితే ఇందులో ఎన్నో సమస్యలు ఇమిడి ఉంటున్నారు. ఈ సమస్యలను పరిష్కించుకుంటూ పోతే డిజిటల్ రంగ ఆర్థిక వ్యవస్థ మరించి పుంజుకునే అవకాశం ఉందని రెడ్ సీర్ తన నివేదికలో ప్రస్తావించింది. ఇప్పటికే వీరంతా డిజిట్ వ్యవస్థపై ఆధారపడినా వీరి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ప్రభుత్వం సైతం డిజిటల్ వ్యవస్థను ప్రోత్సహించడంతో ఈ రంగం మరింతగా దూసుకెళ్లే అవకాశం ఉందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే మారుమూల ప్రాంతాల్లో మాత్రం ఇది సాధ్యమయ్యే పనేనా.. అని చర్చిస్తున్నారు. కానీ రానున్నరోజుల్లో ఈ వ్యవస్థలో మార్పులు జరిగి మరింతగా విస్తరిస్తుందని అంటున్నారు.

## 54 చైనా యాప్‌లపై నిషేధం..



న్యూఢిల్లీ: దేశ భద్రతకు సమస్య ఉన్న నేపథ్యంలో 54 చైనా యాప్‌లను నిషేధించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. నిషేధిత జాబితాలో స్వీట్ సెల్ఫీ హెడ్, బ్యూటీ కెమెరా–సెల్ఫీ కెమెరా, వివా వీడియో ఎడిటర్, టెన్‌సెంట్ జీవర్, ఒన్‌మోజీ ఎరినా, యాప్ లాక్, డ్యుయల్ స్పేస్ లైట్ యాప్‌లు ఉన్నట్లు తెలుస్తోంది.

గత ఏడాది జూన్‌లో చైనాకు చెందిన 59 మొబైల్ అప్లికేషన్లను బ్యాన్ చేసిన విషయం తెలిసిందే. వాటిల్లో పాపులర్ యాప్‌లైన టిక్, వీచాట్, హలో కూడా ఉన్నాయి. జాతీయ భద్రతకు, సార్వభౌమాధికారినికి ముప్పు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 2020 మేలో చైనాతో సరిహద్దు ఘర్షణ మొదలైన తర్వాత ఇప్పటి వరకు 300 యాప్‌లను నిషేధించారు. గాల్వాన్ ఘర్షణ తర్వాత ఆ ఏడాది జూన్‌లో తొలిసారి చైనీస్ యాప్‌లను బ్యాన్ చేశారు.

# 'అష్ట'కష్టాల్లో ఐఐటీలు!

**దేశంలో 2008 09లో మొదలైన 8 ఐఐటీల్లో సమస్యలు**
**విద్యార్థులకు సరిపడా అధ్యాపకుల్లేక ఇబ్బందులు**
**పరిశోధన పత్రాల ప్రచురణ, పేటెంట్లలో వెనుకబాటు**
**ప్లేస్‌మెంట్లలో హైదరాబాద్ ఐఐటీ లాస్ట్.. పేటెంట్‌లలో ఫస్ట్**
**2014 19 మధ్య చేసిన పరిశీలనలను వెల్లడించిన కాగ్**



న్యూఢిల్లీ: దేశంలో 2008 09లో ఏర్పాటు చేసిన 8 ఐఐటీల్లో సమస్యలు తిష్టవేశాయని కాగ్ నివేదిక వెల్లడించింది. పరిపాలన, మౌలిక వసతుల కల్పన సహా పనితీరులో అనుకున్న మేర ఫలితాలను ఈ విద్యా సంస్థలు రాబట్టడం లేదని తెలిపింది. విద్యార్థులకు సరిపడా అధ్యాపకులు లేకపోవడం, పరిశోధన పత్రాల ప్రచురణలో వెనకబాటుతనం.. పీజీ, పీహెచ్‌డీ లాంటి కోర్సుల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి సరైన ప్రాతినిధ్యం లేకపోవడం లాంటివి ఐఐటీల్లో డొల్లతనం బయటపెడుతున్నాయని చెప్పింది. ఐఐటీ హైదరాబాద్ సహా భువనేశ్వర్, గాంధీనగర్, ఇండోర్, జోధ్‌పూర్, మండి, పాట్నా, రోపార్‌లలోని 8 ఐఐటీల్లో 2014 19 మధ్య కార్యకలాపాలను కాగ్ పరిశీలించింది. తమ పరిశీలన నివేదికను ఇటీవలే ముగిసిన శీతాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంటుకు సమర్పించింది. 2008 09లో 8 ఐఐటీల స్థాపనకు రూ.6,080 కోట్లు ప్రతిపాదిస్తే 2019లో అవి పూర్తయ్యేనాటికి సవరించిన అంచనా వ్యయం రూ. 14,332 కోట్లకు పెరిగిందని తెలిపింది. ఇందులో హైదరాబాద్ ఐఐటీ అంచనా వ్యయం రూ.760 కోట్ల నుంచి రూ.2,092 కోట్లకు చేరిందని వెల్లడించింది.

5 నుంచి 36 శాతం అధ్యాపకుల ఖాళీలు : విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపకుల సంఖ్య 1:10 నిష్పత్తిలో ఉండాల్సి ఉండగా హైదరాబాద్ ఐఐటీలో 2018 19 ఏడాదిలో 23 శాతం అధ్యాపకుల కొరత ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. 2,572 మంది విద్యార్థులకు 257 మంది అధ్యాపకులు ఉండాలని, కానీ 197 మందే ఉన్నారని నివేదికలో తేల్చింది. ప్రతి ఏటా కొత్తగా అధ్యాపకులను తీసుకుంటున్నా 7 ఐఐటీల్లో 5 నుంచి 36 శాతం మేర ఖాళీలున్నాయంది. విద్యా నాణ్యతపై ఇది ప్రభావం చూపిందని తెలిపింది. అధ్యాపకుల స్థానాలకు తగినంత మంది అభ్యర్థులు అందుబాటులో లేకపోవడం, పరిమిత మౌలిక సదుపాయాల వల్ల కొంతమంది విద్యార్థుల ఇన్‌టేక్ కెపాసిటీని పెంచలేకపోయారని వివరించింది.

హైదరాబాద్ ఐఐటీలో ప్లేస్‌మెంట్స్ 63 శాతమే : ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల ప్లేస్‌మెంట్ అనేది ర్యాంకింగ్ కొలమానాల్లో ఒకటని, అయితే హైదరాబాద్ ఐఐటీలో 2014 19 వరకు విద్యార్థుల ప్లేస్‌మెంట్ శాతం కేవలం 63గానే ఉందని కాగ్ వివరించింది. 95 శాతం ప్లేస్‌మెంట్స్ ఇండోర్, 84 శాతం ప్లేస్‌మెంట్స్‌తో భువనేశ్వర్ ఐఐటీ రెండో స్థానంలో ఉన్నాయని తెలిపింది. 8 ఐఐటీల్లో హైదరాబాద్ చివరన ఉందనిచెప్పింది. 2014-19 మధ్య కాలంలో పీజీ కోర్సుల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నమోదు శాతం హైదరాబాద్ ఐఐటీలో చాలా తక్కువగా ఉందని కాగ్ వెల్లడించింది. ఎస్సీల్లో 25 శాతం, ఎస్టీల్లో 34 శాతం మంది పీజీ కోర్సుల్లో చేరలేదంది. పీహెచ్‌డీ కోర్సుల్లోనైతే ఎస్టీల్లో 73 శాతం, ఎస్సీల్లో 25 శాతం మందే చేరారని చెప్పింది.

పేటెంట్లలో హైదరాబాద్ ఐఐటీ టాప్: ఆవిష్కరణలకు పేటెంట్లు సాధించడంలో మాత్రం హైదరాబాద్ ఐఐటీ ముందు వరుసలో ఉందని కాగ్ వివరించింది. 2014 19 మధ్య 94 ఆవిష్కరణల పేటెంట్లకు దరఖాస్తు చేసుకుంటే ఏకంగా 16 ఆవిష్కరణలకు పేటెంట్లు దక్కించుకుందని చెప్పింది. ఐఐటీ జోధ్‌పూర్ 4, ఐఐటీ రోపార్ 2 ఆవిష్కరణలకు పేటెంట్లు దక్కించుకున్నాయని వెల్లడించింది.

కాగ్ ఏం సూచించిందంటే..: ఐఐటీల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం, అధ్యాపకుల కొరత తీర్చేలా కేంద్రం చర్యలు చేపట్టాలని కాగ్ సూచించింది. కొత్త బోధన విధానాలు, సమయోచిత కోర్సుల పరిచయం, ఉన్నత విద్యా ప్రమాణాలను పాటిస్తే ఐఐటీలను మానవ వనరుల అవసరాలను తీర్చేందుకు వీలుగా అభివృద్ధి చేయవచ్చని వివరించింది. ఐఐటీలు ప్రచురించిన పేపర్లు, పొందిన పేటెంట్ల ద్వారా ప్రభుత్వేతర వనరుల నుండి నిధులను ఆకర్షించి పరిశోధనలపై మరింత దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలంది. ఐఐటీల కార్యకలాపాలపై గవర్నింగ్ బాడీలు పర్యవేక్షణ పెంచాలని, తరుచుగా భేటీ అవుతూ మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.

## వంగవీటి ఎపిసోడ్.. కొత్త ట్విస్టులు

విజయవాడ, : కృష్ణా జిల్లాలోని విజయవాడ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఊహించని ట్విస్ట్‌లు వస్తున్నాయి. ఎప్పుడు హాట్ హాట్‌గా సాగే బెజవాడ రాజకీయాలు ఇప్పుడు మరింత హాట్‌గా నడుస్తున్నాయి. తాజాగా వంగవీటి రాధా అంశం సంచలనంగా మారింది. ప్రస్తుతానికి టీడీపీలో ఉన్న ఆయన, ఆ పార్టీలో యాక్టివ్‌గా లేని సంగతి తెలిసిందే. ఏదో తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోతున్నారు తప్ప, రాజకీయ పరమైన అంశాల జోలికి వెళ్ళడం లేదు. అలాంటిది తాజాగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు..తనని చంపడానికి కొందరు ప్రయత్నించారని, రెక్కీ కూడా నిర్వహించారని మాట్లాడారు. ఈ మాటలు ఇప్పుడు బెజవాడ రాజకీయాలని కుదేపేస్తున్నాయి. అసలు రాధాని చంపడానికి ప్రయత్నించింది ఎవరనే చర్చ ఎక్కువగా నడుస్తోంది. ఇదే క్రమంలో ఆయన వైసీపీ వైపుకు వెళ్లనున్నారని ప్రచారం జరిగింది. పైగా రాధాకు జగన్ ప్రభుత్వం ఆయనకు సెక్యూరిటీని పెట్టింది. అటు మంత్రి కొడాలి నాని, రాధాకు సెక్యూరిటీ వచ్చేలా చేసినట్లు తెలిసింది. దీంతో రాధా వైసీపీలోకి వెళ్తారనే కథనాలు ఎక్కువైపోయాయి. ఈ తరుణంలోనే రాధా సెక్యూరిటీని తిరస్కరించారు సెక్యూరిటీ తనకు అవసరం లేదని చెప్పేశారు. ఆ వెంటనే టీడీపీ అధినేత చంద్రబాబు, రాధాకు ఫోన్ చేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

అలాగే సెక్యూరిటీని తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వంగవీటి రాధా హత్యకు జరిగిన రెక్కీపై సమగ్ర విచారణ జరుపాలని డీజీపీ గౌతమ్ సవాంగ్‌ని చంద్రబాబు కోరారు. దోషులపై చర్యలు తీసుకోవాలని లేఖలో డిమాండ్ చేశారు. రాధాకు ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని, ఏపీలో శాంతిభద్రతల పరిస్థితి భయంకరంగా ఉందని అన్నారు.అయితే రాధా విషయంలో ఇలా ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు నడుస్తూనే ఉన్నాయి. ఇక రాధా వైసీపీకి వెళ్లడానికి సిద్ధంగా లేరని అర్థమవుతుంది. ఆ విషయంలో రాధా పుత్రిగా క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది.

# మళ్లీ జడలు విప్పుతున్న పంజాబ్ ఉగ్రవాదం

పంజాబ్ ఉగ్రవాదం మళ్లీ జడలు విప్పుతోందా  అసెంబ్లీ ఎన్నికల ముందు కల్లోలానికి కుట్ర జరుగుతోందా..అంటే నిఘా వర్గాలు అవుననే అంటున్నాయి. అదే నిజమైతే రెండున్నర దశాబ్దాల పంజాబ్ శాంతి ప్రమాదంలో పడుతుంది. ఖలిస్తాన్ ఉద్యమం రగిలితే పరిస్థితి ఎలా వుంటుందో గత చరిత్ర చెబుతోంది. రాష్ట్రంలో మళ్లీ ఉగ్ర అలజడికి ఖలిస్తాన్ ఉగ్రసంస్థలు ప్రయత్నించ వచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. డిసెంబర్ 23న జరిగిన లూథియానా పేలుళ్ల కేసులో సిఖ్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే)తో సంబంధం ఉన్న జస్వీందర్ సింగ్ ముల్తానీ జర్మనీలో అరెస్టయ్యాడు. పేలుళ్ల వెనుక యూకే, కెనడా, పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే పలు ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాద సంస్థల హస్తం ఉన్నట్టు వెల్లడైంది. ఢిల్లీ, ముంబైలలో పేలుళ్లకు కూడా పథకం పన్నినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.ముల్తానీ ఖలిస్తాన్ మద్దతుదారుడే కాదు ..పాకిస్తాన్ నుంచి భారతదేశానికి ఆయుధాలు.. మాదకద్రవ్యాలు స్మగ్లింగ్ చేసినట్లు తెలుస్తోంది. నిషేధిత సంస్థ సిఖ్ ఫర్ జస్టిస్‌తో అతడికి సంబంధం ఉంది. ఆ సంస్థ చీఫ్ అవతార్ సింగ్ పన్నుతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇటీవలి రైతు ఉద్యమాన్ని నీరు గార్చటానికి కూడా ముల్తానీ ప్రయత్నించినట్టు వెల్లడైంది. బబ్బర్ ఖాల్సా ఇంటర్నేషనల్, ఖలిస్తాన్ జిందాబాద్ ఫోర్స్, ఆలిండియా సిఖ్ యూత్ ఫెడరేషన్ వంటి సంస్థలు కెనడా, యూకేలో యాక్టివ్‌గా పనిచేస్తున్నాయి. ప్రత్యేక ఖలిస్తాన్ ఎజెండాతో దాదాపు పదమూడు ఉగ్ర సంస్థలు విదేశాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వాటిలో సిఖ్ ఫర్ జస్టిస్ ఒకటి. ఇది సోషల్ మీడియా వేదికగా ఇది సిక్కు జాతీయ వాదం, వేర్పాటు వాద భావజాలాన్ని యువతలో నూరిపోస్తోంది. యువతీ యువకులకు బ్రెయిన్ వాష్ చేసి ఉగ్రవాదం వైపు ఉసిగొలుపుతోంది. ఫలితంగా పంజాబ్‌లో మళ్లీ ఖలిస్తాన్ మాట గట్టిగా వినిపిస్తోంది. భింద్రన్‌వాలే బొమ్మలతో టీషర్ట్లు మార్కెట్లో కనిపిస్తున్నాయి. గత ఏడాది ప్రభుత్వం నలబై టెర్రర్ వెబ్‌సైట్లపై నిషేధం విధించింది. అలాగే ఖలిస్తానీ తీవ్రవాదాన్ని నూరిపోసే పలు మొబైల్ అప్లికేషన్లను కూడా ప్రభుత్వం బ్లాక్ చేసింది. వాటిలో చాలా వరకు టెర్రరిస్టులు, టెర్రరిస్టు సంస్థలకు సంబంధించినవే. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, ఇంటెలిజెన్స్ బ్యూరో, రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ వాటి కార్యకలాపాలపై నిఘా పెట్టాయి. అంతేకాదు వాటి నిర్వాహకులను దేశానికి రప్పించేందుకు కృషి చేస్తున్నాయి. సిక్కు ఉగ్ర సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బీకేఐ) చీఫ్ వాధ్వా సింగ్ ఐఎస్ఐతో కలసి 40 ఏళ్లుగా భారత్ లో తీవ్రవవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. లూథియానా కోర్టు పేలుడుకు పంజాబ్‌లోని స్థానిక గ్యాంగ్‌స్టర్లను సింగ్ వాడుకున్నాడు. 1985లో ఎయిర్ ఇండియా విమానం పేల్చివేత బృందంలో ఇతడు సభ్యుడు. ఆ ఘటనలో 329 మంది చనిపోయారు. వారిలో 280 మంది కెనడా పౌరులు ఉన్నారు. 2004లో చండీగఢ్‌లోని బురైల్ జైలులో సొరంగం తవ్విన ఉగ్రవాదుల్లో ఇతనూ ఉన్నాడు. 2005లో న్యూ ఢిల్లీలోని లిబర్టీ , సత్యం సినిమా హాల్ పేలుళ్లలో అతడి హస్తం ఉంది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద భారతదేశం అతడిని టెర్రరిస్టుగా ప్రకటించి రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. మరో మోస్ట్ వాంటెడ్ ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్ను. అతడు ప్రస్తుత ఖలిస్తానీ తీవ్రవాద ముఖ్యులలో ఒకడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) నాయకుడు. గురుపత్వంత్ సింగ్ పన్ను దశాబ్దాలుగా భారతదేశంలో తీవ్రవాద ఎజెండాను అమలు చేస్తున్నాడు. మన నిఘా సంస్థల ప్రకారం పన్ను కెనడా, యూకె, యుఎస్‌లలో ఉంటున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతడి మకాం న్యూయార్క్‌కు మారినట్టు సమాచారం. పంజాబ్‌లో యువకులతో టెర్రరిస్టు రిక్రూట్‌మెంట్లు జరిపినట్టు అతనిపై అభియోగాలు ఉన్నాయి. ఖలిస్తాన్ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాడు. ఇతర ఖలిస్థానీ సంస్థలతో చురుకుగా టచ్‌లో ఉన్నాడు. హోం శాఖ అతడిపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. మరో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ ప్రస్తుతం కెనడాలో ఉంటున్నాడు. ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ (కెటిఎఫ్) చీఫ్. భారతదేశంలో పలు ఉగ్రవాద దాడుల్లో దీనికి హస్తం ఉంది. ఖలిస్థాన్ తీవ్రవాద సంస్థలలో ముఖ్యమైనది. పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌ను హత్య కేసులో జగ్తార్ సింగ్ తారను చండీగఢ్ కోర్టు దోషిగా నిర్ధారించడంతో నిజ్జర్ దానికి నాయకుడయ్యాడు.



జలంధర్ కు చెందిన నిజ్జర్.. సర్రే, కెనడా, యూకే నుంచి ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. అనేక తీవ్రవాద సంస్థల పునరుద్ధరణకు కృషి చేస్తున్నాడు. వాటికి నిధులు సమకూరుస్తున్నాడు. అతన్ని కెనడా ప్రభుత్వం అదుపులోకి తీసుకుని తరువాత విడుదల చేసింది. దేశానికి వ్యతిరేకంగా సిక్కులలో ద్వేష భావం పెంచే విధంగా నిజ్జర్ సోషల్ మీడియాలో నేరపూరిత ప్రకటనలు పోస్ట్ చేశాడు. వాటికి సంబంధించిన పోస్టులు ఫోటోలు, వీడియోలు ఉన్నాయని దర్యాప్తులో వెల్లడైంది. కెనడాలో ఉంటున్న నిజ్జర్‌పై కూడా రెడ్ కార్నర్ నోటీసు ఉంది. మరో ఖలిస్తానీ తీవ్రవాది పరమ్ సింగ్ పమ్మాని ఇంటర్‌పోల్ నోటీసు ఆధారంగా పోర్చుగల్ ప్రభుత్వం అరెస్టు చేసింది. కానీ రెండు నెలల నిర్బంధం తరువాత అతడిని విడుదల చేసింది. 2007లో పాటియాలా పేలుళ్ల సహా పలు ఉగ్రదాడులలోపమ్మా ప్రమేయం ఉంది. అతడిని అప్పగించాలన్న భారతదేశ అభ్యర్థనను పోర్చుగల్ ప్రభుత్వం తిరస్కరించింది. 2009లో పాటియాలాలో జరిగిన రాష్ట్రీయ సిక్కు సగత్.. రుల్దా సింగ్ హత్యలో కూడా పమ్మా వాంటెడ్ గా ఉన్నాడు. 2010లో హోషియార్‌పూర్ జిల్లాలో స్థానిక డేరా అధినేత సంత్ ప్రధాన్ దాస్ హత్యలో అతడి హస్తం ఉంది. బబ్బర్ ఖల్సా నిధుల కోసం పమ్మా పాకిస్థాన్ కూడా వెళ్లి వచ్చాడు. నిరుడు మొహాలీలోని ఆయన ఇంటిపై దర్యాప్తు బృందం దాడి చేసి తల్లిదండ్రులను ప్రశ్నించింది. మరో టెర్రరిస్టు పన్నూతో కలిసి ప్రస్తుతం నిధుల సేకరిస్తున్నాడు. అందుకోసం తరచూ యూకే, కెనడాకు చక్కర్లు కొడుతుంటాడు. లఖ్బీర్ సింగ్..నిషేధిత ఇంటర్నేషనల్ సిక్కు యూత్ ఫెడరేషన్ ముఖ్య నాయకుడు. జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలేకి దగ్గరి బంధువు. కరడుగట్టిన ఉగ్రవాది. పలు ఉగ్రవాద కేసులలో ఇతనికి ప్రమేయం ఉంది. పంజాబ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించేందుకు సరిహద్దు ఆవల నుంచి భారత్‌కు ఆయుధాలు, పేలుడు పదార్థాల రవాణాలో చురుగ్గా పనిచేస్తున్నాడు. పంజాబ్ పోలీసులు స్థానికులను అరెస్టు చేసి, ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న పలు సందర్భాల్లో వారికి సింగ్‌తో పరిచయం ఉన్నట్టు వెల్లడైంది. వివిఐపిలు, రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని భయాందోళనలకు సృష్టించేందుకు అతని కోసం పనిచేస్తున్నట్టు విచారణలో చెప్పారు. పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యక్రమాలకు పాల్పడుతున్న లఖ్బీర్‌పై కూడా రెడ్ కార్నర్ నోటీసు జారీ అయింది. గుర్జీందర్ సింగ్ పన్ను.. పంజాబ్‌లోని తారణ్ తరణ్ ఇతని సొంత ఊరు. యూకే కేంద్రంగా పనిచేసే ఖలిస్తాన్ ఉగ్రవాది. బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్‌లో కూడా ఇతడు ముఖ్యుడు. పన్నూ కెనడాలో యాక్టివ్‌గా ఉంటూ ఖల్సా మిలిటెంటట్లతో కలిసి పనిచేస్తున్నాడు. పంజాబ్ ఆర్ఎస్ఎస్ నేతల హత్యలలో ఇతని హస్తం ఉంది. పంజాబ్ ప్రభుత్వం కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు అందజేసిన మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఇతని పేరుంది. తన ఎజెండాను అమలు చేయడానికి పంజాబ్ నుండి యువకులను రిక్రూట్ చేస్తున్నాడు. ఇతడిపై యూఏపీఏ, ఐపీసీ, యుధాల చట్టం కింద అనేక కేసులు నమోదయ్యా యి. విదేశాల నుంచి తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడతున్న వీరి అరెస్టుకు భారత్ హోం శాఖ రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది. ఆయా దేశాలపై ఒత్తిడి పెంచి అరెస్టులు జరిగేలా చూడాలి. ప్రస్తుతం కశ్మీర్ తీవ్రవాదులపై భారత్ ఉక్కుపాదం మోపటంతో పాకిస్తాన్ ఆటలు సాగటం లేదు. దాంతో ఐఎస్ఐ మరోసారి పంజాబ్‌పై పంజా విసరాలని చూస్తోంది. ఖలిస్తాన్ తీవ్రవాదాన్ని రావణకాష్టంలా రగిలించాలని పన్నాగం పన్నుతోంది. పంజాబ్ మరోసారి ఉగ్రవాద కోరలకు చిక్కుకో కుండా సర్కార్ చర్యలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది.

## కొనసాగుతున్న కొనుగోళ్లు...



నిజామాబాద్, : రాష్ట్రంలో వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా సాగుతోంది. అన్ని జిల్లాల్లో కలిపి 10.55 లక్షల మంది రైతుల నుంచి ఇప్పటివరకు సుమారు 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పౌరసరఫరాలశాఖ సేకరించింది. ఇప్పటికే ఏడు జిల్లాల్లో ధాన్యం సేకరణ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా 6,950 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి 6,862 కేంద్రాలను తెరిచారు. వాటిలో కొనుగోళ్లు పూర్తయిన 3,382 కేంద్రాలను  ప్రస్తుతం రాష్ట్రంలో 3,252 కొనుగోలు కేంద్రాలు మాత్రమే నడుస్తున్నాయి. కోతలు ముందుగా ప్రారంభమైన ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో కొనుగోళ్ల ప్రక్రియ దాదాపుగా ముగిసింది. ఆలస్యంగా కోతలు జరిగిన సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలలోని పదేసి గ్రామాల్లో రైతుల కోరిక మేరకు కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తున్నప్పటికీ త్వరలోనే మూసివేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. పెద్దపల్లి, జగిత్యాల, సిద్దిపేట, మంచిర్యాల, వరంగల్, జనగాం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, మహబూబ్‌నగర్, మేడ్చల్ జిల్లాల్లో కొనుగోళ్లు పూర్తయిన గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. రాష్ట్రంలో ఈ వానాకాలంలో 1.30 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికార యంత్రాంగం అంచనా వేసింది. వ్యక్తిగత అవసరాలు, మిల్లర్లు కొనుగోళ్లు, విత్తనాల ధాన్యం పోగా 1.04 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అనుకున్నారు. అయితే అక్టోబర్ రెండో వారంలో మొదలు కావలసిన వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ఆ నెలాఖరుకు మొదలయ్యాయి. చాలా జిల్లాల్లో నవంబర్ నెలాఖరు వరకు కూడా కొనుగోళ్లు మొదలు కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళనకు దిగారు. అదే సమయంలో వడ్ల కొనుగోళ్లపై టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పరిస్థితుల్లో ధాన్యం విక్రయించేందుకు రోజుల తరబడి వేచి చూడలేని రైతులు మిల్లర్లకు, ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయించారు. ఇప్పటికీ వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో నేరుగా మిల్లర్లకే ధాన్యం విక్రయిస్తున్న ఉదంతాలు ఉన్నాయి.

దీంతో కోటి మెట్రిక్ టన్నులకుపైగా కొనుగోలు కేంద్రాలకు వస్తుందనుకున్న ధాన్యం ఇప్పటివరకు 60 ఎల్ఎంటీ వరకే వచ్చింది. ఖమ్మం, మహబూబ్‌న గర్, వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యానికి అదనంగా మరో 30 లక్షల వరకు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రైతాంగంపై కక్ష కట్టిన కేంద్రం యాసంగి పంటను తీసుకోబోమని చెప్పడంతోపాటు వానాకాలం పంటను ఎంత సేకరిస్తారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు.

# రెండు రాష్ట్రాల్లో ఓటర్లు...

## హైదరాబాద్ లో పావు శాతం.. ఇదే తంతు



హైదరాబాద్, : నేను తెలుగు భాష లెక్క.. ఆడా ఉంటా.. ఈడా ఉంటా"ఇది ఓ సినిమా డైలాగ్. ఆ డైలాగ్‌కు తగ్గట్లుగానే చాలా మం ది "నేనుతెలుగు ఓటర్‌ను.. ఆడా ఓటేస్తా..ఈడా ఓటేస్తా" అంటున్నా రు. ఇలాఒక్కరో ఇద్దరో కాదు.. ఏపీ, తెలంగాణలో రెండు చోట్ల ఓటు హక్కు ఉన్నోళ్లు లక్షల్లోనే ఉన్నారు. అక్కడా, ఇక్కడా ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఓట్లు వేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ డబుల్ ఓటర్లకు చెక్ పెట్టేలా కేంద్ర ప్రభుత్వం ఎన్నికల చట్టాల (సవరణ) బిల్లును తీసుకొచ్చింది. ఓటర్, ఆధార్ కార్డుల లింకుతో బోగస్, మల్టిపుల్ ఓట్లు ఇకపై గల్లంతు కానున్నాయి.డబుల్,మల్టిపుల్, బోగస్ ఓటర్లుగా నమోదైన వారు రాష్ట్రంలో 30లక్షల నుంచి ఏపీకి చెందిన వాళ్లే ఎక్కువగా ఉన్నారు. 2018లో ఇక్కడ.. 2019లో అక్కడ. 2014లో ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. ఏండ్ల నుంచి తెలంగాణలో ఉన్న ఏపీ వాళ్లు ఇక్కడే ఓటర్ కార్డు తీసుకున్నారు. ఏపీలో ఉన్న ఓటర్ కార్డును అలానే కొనసాగించారు. దీంతో ఇక్కడా, అక్కడా ఓటర్లుగా నమోద య్యారు. ఇతర రాష్ట్రాల వారికీ ఇక్కడ ఓట్లున్నాయి. వీరంతా ఎ క్కువగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఉంటున్నారు. కేసీఆర్ సర్కారు 2018లో ముందస్తు ఎన్నికలకు పోవడంతో ఇక్కడ ఓట్లువేశారు. 2019లో ఏపీ సహా దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నిక లు జరిగాయి. అప్పుడు ఏపీకి వెళ్లి తమ ఓటు వేశారు. గత ఎన్నికల సమయంలో ఏపీలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా తెలంగాణలోని తమ ఓటర్లను గుర్తించి 'స్పెషల్ ప్యాకేజీలు' ఇచ్చారు. ఓటుకు రూ.2వేల నుంచి రూ.5 వేల దాకా ఇచ్చి వెహికల్స్‌లో తరలించారు. రెండు సార్లు జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఏపీ వాళ్లు ఓట్లు వేశారు. ఏపీలో జరిగిన మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసి వచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఓటు అత్యంత కీలకం కాబట్టి ఒక్కొక్కరికి రూ.5 వేల నుంచి రూ.10 వేల దాకా అందుకున్నారు. కోటిజనాభా..  ఓటర్లు ఉన్నారు..

రాష్ట్రంలో డబుల్, బోగస్ ఓటర్ల సంఖ్యకు నిదర్శనమిది. శంషాబాద్, షాద్ నగర్, కొత్తూరు, జడ్చర్ల వంటి ప్రాంతాల్లో ఏపీతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు అధికంగా నివసిస్తున్నారు. వీరిలో మెజార్టీ ప్రజలు రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కును కలిగి ఉన్నామని బహిరంగంగానే చెబుతున్నారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు: పురుషులు 1,52,57690, మహిళలు 1,50,97,292, ట్రాన్స్‌జెండర్లు  1,683, సర్వీస్ ఓటర్లు 1,450, జీహెచ్ఎంసీ ఓటర్లు పురుషులు 38,56,770, మహిళలు 35,46,847, ట్రాన్స్‌జెండర్లు 649.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal,
Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com